1
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
సోమవారం | ఫిబ్రవరి 19, 2024 | www.navatelangana.com

యువతకు క్రికెట్ కిట్టు పంపిణీ

నవతెలంగాణ-పెద్దవూర

బుసిరెడ్డి పౌండష్ ఆధ్వర్యంలో బుసిరెడ్డి పాండు రంగారెడ్డి ఆదివారం మండలంలోని పాల్తీ తాండ గ్రామ యువతకు క్రికెట్‌కిట్‌ను అందజేశారు. ఈసందర్భంగా బుసిరెడ్డి పాండు రంగారెడ్డి మాట్లాడుతూ ఆర్థికంగా ఇబ్బందివున్న నిరుపేద కుటుంబాలకి మన బుసిరెడ్డి ఫౌండేషన్ ఎల్లపుడు అన్నదానం చేయడానికి సిద్ధంగా ఉంటుందని తెలిపారు. సహాయం కోసం టోల్ ఫ్రీ నెంబర్ 9581742356 కు సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు, తిరుమలగిరి సాగర్ మండలం వైస్ యంపిపి యడవల్లి దిలీప్ రెడ్డి, యువకులు అశోక్, దత్తు, భరత్, మురళి, వంశీ, హీమలాల్, లక్ష్మణ్, సాయి, కృష్ణ, కుమార్, సాయి కుమార్, అరవింద్, ప్రవీణ్, నరేష్, పాల్గొన్నారు.

వివాహ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే



నవతెలంగాణ-కొండమల్లేపల్లి

ఆదివారం కొండమల్లేపల్లి పట్టణంలోని కేఎంఆర్ ఫంక్షన్ హాల్లో పెళ్లిపాకల గ్రామానికి చెందిన బోయిని కృష్ణయ్య, నాగమ్మల కూతురు శ్రీలత, సాయి కృష్ణ వివాహ వేడుకల్లో దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ ముఖ్య అతిథులుగా హాజరై నూతన వధూ వరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ, పిఎసిఎస్ చైర్మన్ దూదిపాల వేణుధర్ రెడ్డి, సిఏపల్లి మాజీ సర్పంచ్ గడ్డం శ్రీరాములు, బోయిని శేఖర్, రఘు , శవ్వ వెంకటయ్యకొర్ర నాగరాజు, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

క్రీడలు మానసికోల్లాసాన్ని పెంపొందిస్తాయి..!

- ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి



నవతెలంగాణ-పెద్దవూర

క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపోందిస్థాయని నాగార్జునసాగర్ ఎంఎల్ఏ కుందూరు జయవీర్ రెడ్డి అన్నారు. ఆదివారం మండలం లోని తుంగతుర్తి గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ స్వయంభూ పార్వతీ సమేత సోమేశ్వర స్వామి ఉత్సవాలలో భాగంగా శివసాయి యూత్ ఆధ్వర్యంలో జరుగుతున్న జాతీయ స్థాయి కబడ్డీ పోటీలలో క్రీడాకారులను పరిచయం చేసుకొని ఎమ్మెల్యే మాట్లాడారు. నేటితరం విద్యార్థులు, యువతరం టెక్నాలజీ వైపు దూసుకెళ్తున్న ఈ తరుణంలో క్రీడలపై ఆసక్తిని పెంపొందించేలా క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. క్రీడలతో శారీరక దృఢత్వం, మానసిక ఉల్లాసం పెంపొందడంతోపాటు ఆరోగ్యంగా ఉండేందుకు దోహదపడుతాయన్నారు. ప్రపంచంతో పోటీ పడుతూనే ఆరోగ్యాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. శరీరానికి సరైన వ్యాయామం లేకపోతే రోగాల బారినపడే అవకాశం ఉంటుందన్నారు. ఒకే చోట కూర్చొని కంప్యూటర్ ఉద్యోగం చేసే వారు తప్పనిసరిగా ప్రతిరోజూ కొంత సమయాన్ని వ్యాయామం లేదా క్రీడలకు కేటాయించాలని తెలిపారు.క్రీడల వల్ల దేహదార్యుడంతో పాటు స్నేహభావాన్ని పెంపొందించవచ్చన్నారు. క్రీడల ద్వారా సమాజంలో మంచి గుర్తింపు క్రీడాకారుడికి ఉంటుందన్నారు. మంచి స్నేహపూర్వక వాతావరణం లో ప్రశాంతంగా నిర్వహించు కోవాలని సూచించారు. అనంతరం గ్రామస్తులు కమిటీ సభ్యులు జయవిర్ ను ఘన సన్మానం చేశారు.ఈ కార్యక్రమం లో మాజీ జెడ్పి వైస్ ఛైర్మెన్ కర్నాటి లింగారెడ్డి, మాజీ ఎంపీపీ రమావత్ శంకర నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మల పల్లి చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు శిరసన గండ్ల లక్ష్మి నరసింహమ్మా రావు, ప్రముఖ కాంట్రాక్టర్ శిరసన గండ్ల ప్రదీప్ కుమార్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కట్టెబోయిన అనిల్ కుమార్,యూత్ కాంగ్రెస్ సీనియర్ కాంగ్రెస్ గడ్డంపల్లి వినయ్ రెడ్డి, గుంటుక పెద్ద సైదిరెడ్డి, దుగ్యాల శంకర్,జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు వాసశికర్ల వినయ్ రెడ్డి, ఎంపీటిసి రమావత్ జ్యోతి కృష్ణ జిల్లా కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి గొట్టిపాక కర్తయ్య ఇరుమాది శ్రీనివాస్ రెడ్డి,కబడ్డీ ఆర్గనైజర్ పల్లెబోయిన సత్యనారాయణ యాదవ్,మాజీ సర్పంచ్ సుంకి రెడ్డి ప్రభావతి సంజీవ రెడ్డి,రావుల వేణు,ఇరుమాది శ్రీనివాస్ రెడ్డి,యువకులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



అభయాంజనేయ స్వామి ఆలయానికి రూ.10 లక్షల విరాళం

- మంత్రి కోమటిరెడ్డివెంకట్‌రెడ్డి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

నల్గొండ పట్టణంలోని పాత బస్తిలో గల హనుమాన్ నగర్ లో నూతనంగా నిర్మించే శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయానికి రాష్ట్ర రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి 20 లక్షల రూపాయలు విరాళం ఇస్తానని వాగ్దానం చేశారు. అందులో భాగంగానే ఆదివారం10 లక్షల రూపాయలను మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి వంగూరు లక్ష్మయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గుమ్ముల మోహన్ రెడ్డి, కౌన్సిలర్ కేసాని వేణుగోపాల్,దేవాలయ నిర్మాణ కమిటీ చైర్మన్ బైరగోని రాజయ్య గౌడ్, గుండేబోయిన వెంకటేశ్వర్లు, గుండేబోయిన శేకర్, మద్ది శ్రీను, మామిడి కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో టాలెంట్ టెస్ట్



నవతెలంగాణ- చిట్యాలటౌన్

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో చిట్యాల పట్టణ కేంద్రంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు ఆదివారం టాలెంట్‌టెస్ట్ నిర్వహించారు. కార్యక్రమానికి యూటీఎఫ్ మాజీ జిల్లా కార్యదర్శి కుకుడాల గోవర్ధన్ ,డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్ ముఖ్య అతిథిగా హాజరై పరీక్ష ప్రశ్నాపత్రాన్ని విడుదల చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులకు వార్షిక పరీక్షల్లో భయాన్ని పోగొట్టడానికి అదేవిధంగా వాళ్ళలో ఉన్న ప్రతిభను వెలికితీయడానికి ఈ పరీక్షలు ఉపయోగపడతాయన్నారు.ఎస్ఎఫ్ఐ విద్యారంగ సమస్యల పట్ల పోరాటాలు నిర్వహించడం కాకుండా ప్రతి సంవత్సరం 10వ తరగతి విద్యార్థులకు మోడల్ టెస్ట్ ,ఇంటర్ విద్యార్థులకు మోడల్ ఎంసెట్ నిర్వహించి ప్రతిభ కనబరిచిన వారికి ప్రోత్సాహక బహుమతులు ఇచ్చి వారిని ప్రోత్సహిస్తుందన్నారు.చిట్యాల పట్టణ కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ,పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు జిట్ట సురేష్,ఎస్ఎఫ్ఐ మాజీ మండల కార్యదర్శి వడ్డగాని మహేష్, నాయకులు మధు, మేడిరాజు ,శ్యామ్,గిరి ప్రసాద్,సురేష్ ,శ్రీను తదితరులు పాల్గొన్నారు.



ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

జనవి జ్ఞాన వేదిక నిర్వహి ంచే ఉచిత వైద్య శిబిరాలను సద్వి నియోగం చేసుకో వాలని ప్రముఖ న్యూరో ఫిజీషియన్ డాక్టర్ గోపాలం శివన్నా రాయణ, డా కోమలిలు కోరారు. ఆదివారం స్థానిక నవజ్యోతి పాఠశా లలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఫిట్స్, పక్షవాతం, బిపి షుగర్ వ్యాధులకు ఉచిత ఆరోగ్య వైద్య శిబిరము నిర్వహించారు. ఈ శిబిరంలో 280 మంది రోగులు వైద్య సేవలు అందించారు. డాక్టర్ రాజు, డాక్టర్ చక్రవర్తి సహకారంతో ఉచితంగా మందులు అందజేశారు. తదుపరి శిబిరం జూన్ 16న నిర్వహించబడునని జనవిజ్ఞాన వేదిక ప్రతినిధులు రమణారెడ్డి, అమరయ్య తెలిపారు. ఈ శిబిరంలో వాలంటీర్లుగా బీవి రంగారెడ్డి, అక్కయ్య బాబు, నక్క శ్రీనివాస్, శోభ, వేదశ్రీ, వెంకటేశ్వర్లు, కృష్ణా రావు, వెంకటరమణారెడ్డి పాల్గొన్నారు.

డివిజన్‌లో శాంతిభద్రతలను కాపాడాలి

- డీఎస్పీని కోరిన ఎమ్మెల్యే బీఎల్ఆర్



నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ డివిజన్లో శాంతి భద్రతలను కాపాడాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి కోరారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన డీఎస్పి రాజశేఖర్ రాజును ఆదివారం ఆయన డిఎస్పీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజకవర్గంలో శాంతి భద్రతలు కాపాడేలా తమ విధులు నిర్వర్తించాలన్నారు. పట్టణంలో జరుగుతున్న దొంగతనాలపై ప్రత్యేక నిఘా పెట్టాలన్నారు. ముఖ్యంగా చాలా మంది యువత గంజాయి లాంటి మత్తు పదార్థాలకు బానిస అవుతున్నారని యువతపై ప్రత్యేక దృష్టి పెట్టి మన మిర్యాలగూడని గంజాయి రహిత నియోజకవర్గంగా తీర్చి దిద్దాలని కోరారు. వారికి సహకరించే వారు ఎవ్వరు ఉన్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. దానికి మా సహకారం ఎల్లప్పుడూ ఉంటాయన్నారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు నూతన వేణుగోపాల్ రెడ్డి దేశిడి శేఖర్ రెడ్డి, సిద్ధు నాయక్, పొలగాని వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

శేషవాహనంపై ఊరేగిన పార్వతీ పరమేశ్వరులు



నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మండలపరిధిలోని చెర్వుగట్టులో గల ప్రసిద్ధ క్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానం వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం తెల్లవారుజామున శేషవాహనంపై స్వామివారి సేవా కార్యక్రమంను దేవస్థాన ప్రధాన అర్చకులు పోతులపాటి రామలింగేశ్వరశర్మ, దేవస్థాన కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్‌కుమార్‌ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.శివపార్వతులకు తెల్లవారుజామునుండే గవ్యాంత మర్ధనలు,సూర్య నమస్కారాలు,దీక్షాహోమాలు, రుద్ర హోమం, బలిహరణ, సదస్యం పేద సప్తి సరస్వతి పూజ,మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం,మహానివేదన, నీరాజన మంత్రపుష్పం ఆంజనేయ స్వామికి లక్ష తమలపాకుల పూజ వంటి కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు భక్తులకు అందజేశారు.

వెలిమినేడులో పూర్వవిద్యార్థుల సమ్మేళనం



నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిట్యాల మండలంలోని వెలిమినేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1992-93 ఎస్ఎస్‌సి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం నిర్వహి ంచారు. ఈ ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్యఅ తిథులుగా ఉపాధ్యాయులు కుమారస్వామి, అమరేం దర్‌రెడ్డి, బ్రహ్మాచారిలు హాజర య్యారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ తమ సర్వీస్ కాలంలో విద్యార్థులకు ఇచ్చిన సూచనలు, సలహాలు పొంది జీవితంలో ఉన్నత స్థితిలోకి వచ్చిన సందర్భంగా తమ జీవితం ధన్యం అయినట్లుగా సంతృప్తిని వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు తమ విద్యార్థి దశలో గడిపిన క్షణాలను తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఇటీవల చనిపోయిన మిత్రుడు మేడి యాదయ్య కుటుంబానికి 50 వేల రూపాయలు ఆర్థిక సాయం చెక్కును వారి కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో కావలి శ్రీనివాస్, గోలి మల్లేష్, అంతటి శ్రీను, రాంబాబు, సాయికుమార్, భాస్కర్, వెంకటేష్, ఎల్లయ్య, శేఖర్, కృష్ణారెడ్డి, రాజు, గోపాల్, సునీత, పద్మ నిర్మల, సులోచన, కస్తూరి, జంగమ్మ, జ్యోతి, విజయ పాల్గొన్నారు.

బాలునాయక్ ద్వారానే అభివృద్ధి సాధ్యం



నవతెలంగాణ-చింతపల్లి

దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ ద్వారానే దేవరకొండ నియోజకవర్గంలోని అన్ని మండలాలు అభివృద్ధి జరుగుతుందని మాజీ ఎంపీటీసీ ఉప్పు శ్రీశైలం అన్నారు. ఆదివారం ఆయన చింతపల్లి మండలంలోని కుర్మేడు ఎక్స్‌రోడ్లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. దేవరకొండ నియోజకవర్గం అన్ని నియోజకవర్గాలలో భాగంగా వెనుకబడ్డ నియోజకవర్గం అని బాలునాయక్ మంత్రి పదవి ఇచ్చి వెనుకబడ్డ ప్రాంతమని అభివృద్ధి చేసే దిశగాగా చూడాలని అన్నారు. బాలునాయక్ ద్వారానే అన్ని గిరిజన ప్రాంతాలు అభివృద్ధి చెందాయని వారన్నారు. బిఆర్ఎస్ పరిపాలనలో ధరణి పేరుతో భూములు లాక్కొని కబ్జా చేసి కోట్లు దండుకున్నారని వారన్నారు. బుధన్ భూములు లావణ్య పట్టాలు కూడా ఎక్కడపడితే అక్కడ బై నెంబర్ లేసి బినామీల పేర్ల పట్టా చేయించుకున్నారని ఆరోపించారు. రైతులకు భూమాత ద్వారా సరైన న్యాయం జరుగుతుందని ఏ ఒక్క రైతు కూడా అధైర్య పడద్దని అన్నారు.

ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదానం



నవతెలంగాణ-నల్గొండటౌన్

సుచిత గ్రామీణ వైద్యుల సంఘం కట్టంగూర్ మండల కార్యదర్శి అజ్మత్ సహకారంతో ఆదివారం జనయేత్రీ ఫౌండేషన్ జిల్లా అధ్యక్షులు కంబా లశివలీల ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని గడియారం సెంటర్లో 20 యాచకులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవికాలం దృష్ట్యా రాబోయే రోజుల్లో వృద్ధులకు మజ్జిగ,మంచినీళ్ల అందజేస్తానని తెలిపారు.

నేడు పీఎం విశ్వకర్మపై అవగాహనా సదస్సు

నవతెలంగాణ-నల్గొండకలెక్టరేట్

నేడు పిఎం విశ్వకర్మ పథకంపై జిల్లా కలెక్టరేట్లోని ఉదయాదిత్య భవన్‌లో ఉదయం 10 గంటలకు అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సదస్సుకు జిల్లాలోని అన్ని మండలాల కు సంబంధించిన 18 రకాల చేతివృత్తుల విశ్వకర్మ కులస్తులు, సంఘ నాయకులు హాజరుకావాలని కోరారు. ఈ పథకానికి సంబంధించి పూర్తి వివరాలు pmvishwakarma.gov.in వెబ్సైట్ ద్వారా తెలుసుకోవచ్చని పేర్కొన్నారు.

ద్వాదశ జ్యోతిర్లింగాల మహా పడిపూజ

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

వంక మామిడి గ్రామంలో ఆదివారం ద్వాదశ జ్యోతిర్లింగాల మహా పడిపూజ కార్యక్రమాన్ని గురుస్వామి సుర్వి సత్యనారాయణ ఆధ్వర్యంలో సూరి శివ స్వామి నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమంలో గురు స్వాములు, నర్సిరెడ్డి, అంజయ్య ,ధనుంజయ నరసింహ ,అశోక్, మరియు శివ స్వాములు బాలు దుర్గ ,శివ ,ధనుంజయ, ధనుంజయ లింగస్వామి, హేమంత్, కృష్ణ, భాస్కర్ శ్రవణ్కుంకర్, సతీష్, రాజు సాయి నరసింహ శ్రీకాంత్ ,మహేష్ ,శీను పాల్గొనగా ముఖ్య అతిథులుగా డిసిసి వైస్ ప్రెసిడెంట్ సామ మధుసూదన్ రెడ్డి , సింగిల్ విండో వైస్ చైర్మన్ మోహన్ రెడ్డి, నరసింహారెడ్డి, ధర్మారెడ్డి పల్లి సర్పంచ్ సామ రవీందర్ రెడ్డి వంకమామిడి మాజీ సర్పంచ్ గ్రామస్తులు బొడిగ శంకరయ్య భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కార్మికుల కోసం ఆరోగ్య పరీక్షలు

- ఏఎల్ఓ మంజుల



నవతెలంగాణ-మిర్యాలగూడ

కార్మికులు తరచు ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని మిర్యాలగూడ అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ మంజుల అన్నారు. భవన నిర్మాణ, ఇతర నిర్మాణ కార్మికులకు సిఎస్సి హెల్త్ కేర్ అండ్ వెల్నెస్ సర్వీసెస్ లిమిటెడ్ ఆధ్వర్యంలో స్థానిక మునిసిపల్ కార్యాలయ ఆవరణలో సంపూర్ణ ఆరోగ్య పరీక్షలను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వివిధ నిర్మాణ రంగాల్లో పని చేస్తున్న కార్మికులు ఆరోగ్య కర, సురక్షితంగా పనులు చేయాలంటే ముందస్తుగా ఆరోగ్య పరీక్షలు అవసరమని ఆమె అన్నారు. అనారోగ్యాన్ని ముందుగానే తెలుసుకుని ఆరోగ్యంగా ఉండవచ్చని ఆమె అన్నారు. కార్యక్రమంలో కో ఆర్డినేటర్ రమేష్, డాక్టర్ రాకేష్, సిసి మల్లేష్, టెక్నీషియన్లు పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన ప్రముఖులు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

నూతన వధూవరులు పడాల మహేష్, మేఘన వివాహం ఒక ప్రైవేట్ ఫంక్షన్‌హాల్‌లో ఆదివారం జరగగా, నవతెలంగాణ జర్నలిస్ట్ యేలగల కుమారస్వామి, పట్టణ ప్రముఖులు చింతపండు వెంకటేష్, చింతపండు రజని, ఎలుగల స్వర్ణలత, కోకల శ్రీజ ముఖ్య అతిథులుగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బంధుమిత్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పురుగుల మందు తాగి యువకుడు మృతి

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

కూలి పనికి వద్దని ఏదో ఒక ఉద్యోగం చూసుకోవాలని కుటుంబ సభ్యులు మందలించడంతో క్షణికావేశంలో యువకుడు పురుగుల మందు తాగి మృతి చెందిన సంఘటన ఆదివారం కొండమల్లేపల్లి మండల పరిధిలోని జానీగాని తండా గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన రామావత్ కోటియా, జంక ,దంపతుల రెండవ కుమారుడైనటువంటి రమావత్ అశోక్ 23 సంవత్సరాలు డిప్లమా పూర్తి చేశాడు గత తొమ్మిది నెలల క్రితం హాలియా కు చెందిన మౌనికతో వివాహం చేసుకున్నాడు. ఈ సందర్భంగా కుటుంబ పోషణ కష్టంగా ఉండడంతో అశోక్ తండాకు వచ్చి కొండమల్లేపల్లి పట్టణంలో సెంట్రింగ్ కూలి పని చేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. కుటుంబ సభ్యులు అశోక్‌ని పలుమార్లు కూలి పని వద్దు అని ఏదో ఒక ఉద్యోగం చూసుకోవాలని చెప్పడంతో విసుగు చెంది యువకుడు తల్లిదండ్రులను బెదిరించేందుకు కోసం క్షణికావేశంలో యువకుడు పురుగుల మందు తాగాడు గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే అశోకుని దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు మృతిని భార్య మౌనిక ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రామ్మూర్తి తెలిపారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సూర్యాపేట
సోమవారం | ఫిబ్రవరి 19. 2024 | www.navatelangana.com

అనుమానాస్పద వ్యక్తి పోలీసులకు అప్పగింత

నవతెలంగాణ-కోదాడరూరల్

మండలపరిధిలోని తొగర్రాయి సబ్‌స్టేషన్ దగ్గర అనుమానాస్పదంగా తిరుగుతున్న వ్యక్తిని స్థానికులు పట్టుకుని పోలీసులకు అప్పగించిన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది.రూరల్ ఎస్సై అనిల్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని తొగర్రాయి సబ్ స్టేషన్ సమీపంలో అనుమానా స్పదంగా వ్యక్తి తిరుగుతుండడంతో గ్రామస్తులు పట్టుకున్నారు.అతని వాలకం చూస్తే చిన్న పిల్ల లను ఎత్తుకెళ్లే విధంగా ఉన్నట్లు తెలిపారు. అతని దగ్గర బస్తాలు ఉండడంతో పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు అతనిని రూరల్ పోలీస్‌స్టేషన్‌కు తరలించి విచారిస్తున్నారు.

కోదాడ రూరల్ ఎస్సైకి ఘనసన్మానం

నవతెలంగాణ-కోదాడరూరల్



ఇటీవల నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన రూరల్ ఎస్సై అనిల్‌రెడ్డిని కాంగ్రెస్ సీనియర్ నాయకులు భాషబోయిన భాస్కర్ ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



రోడ్డు భద్రతా వారోత్సవాల సందర్భంగా కళా ప్రదర్శన

నవతెలంగాణ-హుజూర్ నగర్

రోడ్డు భద్రతా వారోత్సవాలు సందర్భంగా పట్టణంలోని కోదాడ మిర్యాలగూడ రోడ్డుపై కళాకారులు ప్రదర్శన నిర్వహించి వాహనదారులకు అవగాహన కల్పించారు.ట్రాఫిక్ రూల్స్ పాటించకపోయినట్లయితే కలిగే అనర్థాలు, ప్రమాదాలను గురించి వారి సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కళాకారులు సత్యనారాయణ, జొన్నలగడ్డ గోవింద్ తదితరులు పాల్గొన్నార.

గురుకుల విద్యార్థినులమృతిపై సమగ్రవిచారణ జరపాలి

- కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోటగోపి

నవతెలంగాణ-సూర్యాపేట



సూర్యాపేట మండంలోని ఇమామ్‌పేట సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఇంటర్ మీడియట్, 10వ తరగతి చదువుతున్న దగ్గుపాటి వైష్ణవి, ఇరుగు హస్మిత ల మరణాలపై సమగ్ర విచారణ జరపాలని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆదివారం స్థానిక ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో హస్మిత మృతదేహాన్ని పరిశీలించారు.మృతురాలి తల్లితో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం మాట్లాడుతూ వారం రోజుల వ్యవధిలో ఒకే పాఠశాలకు చెందిన ఇద్దరు అమ్మాయిలు మృతి చెందడం చాలా బాధాకరమన్నారు.వైష్ణవి మృతి చెందిన సందర్భంగా తోటి విద్యార్థులతో కలిసి ఆమెను కాపాడడం కోసం ప్రయత్నించినా వారిలో హస్మిత ఒకరని తెలిపారు. నాటి నుండి సెలవులు ఇవ్వడం తో ఇంటికి వెళ్ళిన హస్మిత భయాందోళన తో,మానసికంగా ఇబ్బందులు పడుతుందని పేర్కొన్నారు. వైష్ణవి మృతిలో భాగంగానే హస్మిత ఘటన జరిగిందన్నారు.గురుకుల పాఠశాలల్లో జరుగుతున్న వరుస ఘటనలపై ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమన్నారు.నేటికీ వైష్ణవి మృతికి సంబంధించి ప్రాథమిక వివరాలు కూడా వెల్లడించక పోవడం సరి కాదన్నారు.ఆడపిల్లలు వరుసగా మృతి చెందుతుంటే కలెక్టర్,ఎస్పీ పాఠశాలను సందర్శించకపోవడం దారుణ మన్నారు. కంటి తుడుపు చర్యగా ప్రిన్సిపాల్‌ను సస్పెండ్ చేసి చేతులు దులుపు కున్నారని విమర్శి ంచారు. కలెక్టర్, ఎస్పీ రంగంలోకి దిగి విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకొని విద్యార్థినుల కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు సోమపంగు నర్సయ్య,ఇరుగు క్రాంతి,గోపి,సుధీర్, తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా బొడ్రాయి తృతీయ వార్షికోత్సవం

నవతెలంగాణ-నూతనకల్

మండలపరిధిలోని చిల్పకుంట్ల గ్రామంలో బొడ్రాయి ముత్యాలమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన తృతీయ వార్షికోత్సవాల సందర్భంగా ఆదివారం ముత్యాలమ్మ తల్లికి ఘనంగా బోనాలను చెల్లించారు.ఈ సందర్భంగా మహిళలు ఉదయాన్నే కొత్త కుండలో బోనాలను వండుకొని పసుపు కుంకుమలతో పూలతో వేపాకులతో అలంకరించి ప్రదర్శనగా వెళ్లి ముత్యాలమ్మ దేవత వద్ద ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రస్తుత ప్రజాప్రతినిధులు, గ్రామపెద్దలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

చదువులోనే కాదు పంటలను పండించడంలోనూ..

సత్తా చాటుతున్న తేజ విద్యార్థులు



నవతెలంగాణ-కోదాడరూరల్

చదువులోనే కాదు పంటలను పండించడంలోనూ తేజ విద్యాలయ విద్యార్థులు సత్తా చాటుతున్నారని రైతుబడి రాజేందర్‌రెడ్డి అన్నారు.పట్టణ పరిధిలోని కొమరబండ గ్రామశివారులో ఉన్న తేజ విద్యాలయ విద్యార్థులు వినూత్నంగా సాగుచేస్తున్న మా తోట కార్యక్రమాన్ని ప్రముఖ యూట్యూబర్ రైతుబడి రాజేందర్‌రెడ్డి ఆదివారం సందర్శించారు. విద్యార్థులు పాఠశాలలోనే ఒక ఎకరం విస్తీర్ణంలో ఆధునిక పద్ధతులలో వ్యవసాయం చేయించడం జరుగుతుందన్నారు.వివిధ రకాల పంటలను విద్యార్థులకు పరిచయం చేయడం, విత్తనాలను సేకరించడం, భద్రపరచడం, మడులు తయారు చేయడం, పాత వస్త్రాలతో మల్చింగ్ చేయడం, జీవామృతం తయారీ, పంట మార్పిడి విధానం, నీరు పొదుపుగా వాడడం వంటి అనేక విధానాలను పాటించడాన్ని రాజేందర్‌రెడ్డి చూసి విద్యార్థులను అధ్యాపకులను అభినందించారు. విద్యార్థులతో ముఖాముఖి చర్చలో పాల్గొని వారి సందేహాలను నివృత్తి చేశారు. ప్రతి పాఠశాలలోను పిల్లలకు ఈ తరహా ప్రకృతి పాఠాలను చదువుల్లో భాగంగా చేయాలని చెపుతూ ఇక్కడ నిర్వహించే మాతోట కార్యక్రమం అన్ని పాఠశాలలకు, విద్యార్థులకు ఆదర్శమని కొనియాడారు. తేజ విద్యార్థులు పాఠశాల జీవ శాస్త్ర విద్యలో భాగంగా మొక్కల పెంపకం, పర్యావరణం, సేంద్రియ వ్యవసాయ విధానాల మీద అవగాహన పెంచడం కోసం మాతోట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమంలో తేజ విద్యాలయ మాతోట నిర్వాహకుడు గొబ్బి నాగేశ్వరరావు, జీవశాస్త్ర అధ్యాపకులు మాదూరి శ్రీనివాస్, ప్రిన్సిపాల్ రమాసోమిరెడ్డి, ,వైస్‌ప్రిన్సిపాల్ మంత్రిప్రగడ వేణుగోపాల్‌రావు పాల్గొన్నారు.



పునర్‌ప్రతిష్ఠ కార్యక్రమంలో ప్రజలంతా భాగస్వామ్యం కావాలి

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణంలో నిర్మిస్తున్న కోదండ రామాలయా పునర్‌ప్రతిష్ఠా కార్యక్రమంలో ప్రజలంతా భాగస్వాములు కావాలని కాంక్షిస్తూ నాగు బండి నళిని ఆధ్వర్యంలో గడపగడపకు హనుమాన్‌చాలీసా కార్యక్రమాన్ని కనుల పండువగా నిర్వహించారు.ఆదివారం నయానగర్‌లో సీతారామచంద్రస్వామి చిత్రపటాలను రథంపై ఊరేగిస్తూ జైశ్రీరామ్ అంటూ నినాదాలు చేస్తూ మహిళలు, కోలాటాలు భజనలతో ఊరేగింపు ఉత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. నయానగర్‌లో దేవరపల్లి. మల్లేశ్వరి, నాగిరెడ్డి సహకారంతో 108 గడపలకు హనుమాన్ చాలీసా కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేశారు. ఈకార్యక్రమంలో చందర్‌రావు,ఈదులకృష్ణయ్య,అన్నపూర్ణ,సౌమ్య, సుభద్ర,లక్ష్మీసంధ్యా,అనంతమ్మ పాల్గొన్నారు.



ప్రజలు భక్తిభావాన్ని పెంపొందించుకోవాలి

నవతెలంగాణ-మద్దిరాల

ప్రజలు భక్తి భావాన్ని పెంపొందించుకోవాలని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు అన్నారు.ఆదివారం మండలంలోని మామిళ్ళ మడవలో నూతంగా నిర్మించిన శివాలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలకు శివయ్య ఆశీస్సులు ఉండాలని ప్రార్థించారు.గ్రామాభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లపుడూ ఉంటుందన్నారు.అనంతరం ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించారు.ఆ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ముక్కాల అవిలమల్లు, మార్తా కృష్ణమూర్తి, పచ్చిపాల వెంకన్న,జిల్లా నాయకులు నూకల జగన్ రెడ్డి,గ్రామశాఖ అధ్యక్షుడు వాసంపల్లి వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మైహోమ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం

నవతెలుగాణ-మఠంపల్లి



కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ లో భాగంగా మైహోం సిమెంట్స్ పరిశ్రమ అధ్వర్యంలో ఆదివారం చౌటపల్లిలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. కార్యక్రమాన్ని సంస్థ ప్రెసిడెంట్, యూనిట్‌హెడ్ ఎన్.శ్రీనివాసరావు ప్రారంభించారు.ఈసందర్భంగా అయన మాట్లాడుతూ మెహోం సిమెంట్స్ పరిశ్రమ సీఎస్ఆర్ కార్యక్రమాలలో భాగంగా పరిసరగ్రామాలలో ఉచిత వైద్యశిబిరాలను నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈశిబిరంలో రక్తపోటు, మధుమేహం,గుండె మూత్రపిండ ములు,స్త్రీలకు సంబంధించినవ్యాధులు, చిన్నపిల్లలకు వచ్చే వ్యాధులకు పరీక్షలు చేసి మందులు అందజేస్తున్నట్టు తెలిపారు.ఈ వైద్య శిబిరంలో 650 మందికి పరీక్ష చేసి మందులు అందించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్లు అశోక్‌కుమార్, యం.డి, సౌజన్య, గైనకాలజిస్ట్, డాక్టర్ పార్థు,పిడియాట్రిక్, సాయికిరణ్,ఎంపీటీసీ సైదారాణి,కుమ్మరికుంట్ల వెంకటనారాయణ, మాజీ సర్పంచ్ కృష్ణవేణి నరేష్,సింగారపు సైదులు, రాంరెడ్డి,సంస్థ అడ్వైజర్ జగన్నాధరావు,ఏజీఎం శ్రీనివాస్, హెల్త్ ఆఫీసర్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.



ఐఎన్టీయూసీ ఆధ్వర్యంలో సంజీవరెడ్డి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-హుజూర్‌నగర్

ఐఎన్టీయూసీ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ సంజీవరెడ్డి జన్మదిన వేడుకలను ఐఎన్టీయూసీ నియోజకవర్గ అధ్యక్షుడు బెల్లంకొండ గురవయ్య అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు.ఈ సందర్భంగా గురువయ్య మాట్లాడుతూ డాక్టర్ సంజీవరెడ్డి దేశ ప్రపంచ కార్మిక నేతగా ఎదిగాడన్నారు .ఆయన జీవితం ఎందరో కార్మికులకు ఆదర్శమన్నారు.నీతి నిబద్ధతతో విలువలతో కూడిన రాజకీయ జీవితం ఆయన గడుపుతున్నాడని అభినందించారు.ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ జిల్లా నాయకుడు చింతకాయల రాము, ఫార్వార్డ్ రైస్ మిల్ డైవర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు సలికంటి జానయ్య, చప్పిడి సావిత్రి, కందుల వెంకటేశ్వర్లు, లలిత, గడ్డం నాగయ్య, అమరబోయిన ప్రసాద్, ఆకుల కోటేశ్వరరావు, సీతారాములు తదితరులు పాల్గొన్నారు



మెథడిస్ట్ చర్చిపై జరిగిన దాడిని ఖండించిన పాస్టర్ యేసయ్య

నవతెలంగాణ-కోదాడరూరల్

రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గం జాన్వాడ గ్రామంలో మెథడిస్ట్ చర్చిపై జరిగిన దాడిని యునైటెడ్ పాస్టర్స్ అండ్ క్రిస్టియన్ అసోసియేషన్ నియోజకవర్గ అధ్యక్షులు యేసయ్య ఆదివారం ఖండించారు.గాయపడి హాస్పిటల్ పాలైన పాస్టర్ విశ్వాసుల కొరకు కోదాడ బాప్టిస్ట్ చర్చిలో ప్రత్యేకమైన ప్రార్థన నిర్వహించారు.వారు త్వరగా కోలుకోవాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. క్రైస్తవులు శాంతిపరులు, అహింసవాదులు ప్రతి ఒక్కరూ బాగుండాలని ప్రతి ఒక్కరికి మేలు కోరుతూ, ఎంతోమంది చెడు మార్గంలో నుండి మంచి మార్గంలోకి రావడానికి దోహదం చేసే వ్యక్తులు, ఇలాంటి వారిపై దాడులు చేయడం మంచిది కాదన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ తండు హరికృష్ణగౌడ్‌కు పెన్స్‌ఆఫ్ హానర్ అవార్డు



నవతెలంగాణ-హుజూర్‌నగర్‌రూరల్

హుజూర్‌నగర్‌కు చెందిన డాక్టర్ తండు హరికృష్ణగౌడ్ రచించిన ఎవాల్యుయేటింగ్ ఫ్యాక్టర్స్ ఎఫెక్టింగ్ యూజ్ ఆఫ్ మెడికల్ డయాగ్నస్టిక్స్ ఎక్విప్మెంట్స్ అనే పుస్తకానికి గాను ఈ అవార్డు ప్రశాస్ పబ్లికేషన్ హైదరాబాద్ నుండి లభించింది.ఈ పుస్తకంలో డయాగ్నస్టిక్స్‌కి సంబంధించిన ఎక్విప్మెంట్స్ వాటి యొక్క పనితీరు ల్యాబ్ మెషినరీ క్వాలిటీ కంట్రోల్స్ ద్వారా రక్త పరీక్షల్లో వచ్చే కచ్చితత్వం గురించి క్లుప్తంగా రాశారు. ఈ పుస్తకం మెడిసిన్ విద్యార్థులకు బాగా ఉపయోగపడుతుందని తెలిపారు. త్వరలో ఈ పుస్తకం అమెజాన్, ఫ్లిప్కార్ట్‌లలో రిలీజ్ చేయనున్నారని చెప్పారు. ఈ పుస్తకావిష్కరణలో హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్ మోక్ష గార్డెన్‌లో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖ పబ్లిషర్స్, డాక్టర్స్, ఆయా యూనివర్శిటీల వైస్‌ఛాన్సలర్స్, ప్రొఫెసర్లు పాల్గొన్నారు.



పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-ఆత్మకూర్‌ఎస్

మండలంలోని ఏపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2011- 12 సంవత్సరాలలో 10వ తరగతి చదువుకున్న విద్యార్థులు ఆదివారం అశ్వాఖ్ ఫంక్షన్‌హాల్‌లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. ముందుగా వందేమాతర గేయంతో ప్రారంభించారు. తమతో పాటు పదవ తరగతి వరకు చదువుకొని మరణించిన విద్యార్థులకు సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు తాము చదువుకున్న రోజుల్లో జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ సంతోషంగా గడిపారు . అనంతరం ఉపాధ్యాయులు విద్యార్థులకు భవిష్యత్తు గురించి సందేశం ఇస్తూ ముగించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పి వెంకటయ్య , మల్లయ్య వీరారెడ్డి , వెంకట రాంరెడ్డి ,వెంకన్న , శ్రీనివాసచారి , దయాకర్ రావు, సైదులు , విద్యార్థులు ఎరుకల సైదులు జలగం సతీష్, నాగరాజు, మహేష్ శివ శ్రీకాంత్, ఉపేందర్ ,విద్యార్థినిలు మౌనిక ,సరస్వతి ,శ్రీలత, అనిత ,సరిత ,సంధ్య పావని సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ విఫ్‌ను ధిక్కరించిన కౌన్సిలర్లపై వేటు

నవతెలంగాణ-నేరేడుచర్ల



బీఆర్ఎస్ విఫ్‌ను .క్కరించిన ఐదుగురు కౌన్సిలర్లను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నామని ఆ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి చిత్తలూరు సైదులు అన్నారు.ఆదివారం నేరేడుచర్ల పట్టణంలోని ఆ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు.పార్టీ కన్న తల్లి లాంటిదని, పార్టీ నియమ నిబంధనలకు కట్టుబడకుండా పార్టీ వ్యతిరేక కార్యక్రమాలు పాల్పడే వారు ఎవరైనా ఎంత పెద్ద నాయకులైనా సహించేది లేదని హెచ్చరించారు. నేరేడుచర్ల మున్సిపల్ కౌన్సిలర్స్ 04 వార్డు షేక్ భాష,05 వార్డు అలక సరిత,09 వార్డు బానోత్ లలిత,14 వార్డు వేమూరి నాగ వేణి,15 వార్డు కుంకు సులోచన, బీఆర్ఎస్ ఇచ్చిన విఫ్‌ను ధిక్కరించినందున వారిని మాజీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి ఆదేశానుసారం పార్టీ సస్పెండ్ చేశామన్నారు.ఈకార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు అరిబండి సురేష్‌బాబు, డీసీసీబీ డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి ,మాజీ మార్కెట్ చైర్మెన్ నాగండ్ల శ్రీధర్ బాబు, మాజీ మున్సిపల్ చైర్మెన్ చందమల్ల జయబాబు, మాజీ జిల్లా ఉపాధ్యక్షులు కొనతం లచ్చిరెడ్డి, గ్రంథాలయ చైర్మెన్ మార్కండేయ, మండల ప్రధాన కార్యదర్శి యల్లబోయిన లింగయ్య యాదవ్, బీఆర్ఎస్ నాయకులు ఇనుపాల పిచ్చి ి ండ్డి, లావుడియా శ్రీనునాయక్, బానోతు బాలునాయక్, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

డీఎస్పీకి శుభాకాంక్షలు తెలిపిన జెడ్పీటీసీ

నవతెలంగాణ-అర్వపల్లి



సూర్యాపేట నూతన డీఎస్పీ బాధ్యతలు చేపట్టిన జి.రవిని జెడ్పీటీసీ దావుల వీర ప్రసాద్‌యాదవ్ కలిసి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియ జేశారు. పుష్ప గుచ్ఛం అందజేశారు.

యల్లయ్య కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-ఆలేరుటౌన్



మండలంలోని కొలనుపాక గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆకుల ఎల్లయ్య కుటుంబ సభ్యులను ఆదివారం వారి నివాసం వద్ద ప్రభుత్వ విప్ ,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పరామర్శించారు. ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. మృతుడి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటానన్నారు. కార్యక్రమంలో ఆపార్టీ నాయకులు బండ వీర మల్లయ్య ,జగత యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఎల్‌ఓసీ చెక్కు అందజేత

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం



మండలంలోని గుడిమల్కాపురం గ్రామానికి చెందిన మన్నె భీమారెడ్డి కుటుంబ సభ్యులకు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఆదివారం రూ.2 లక్షల 75 వేల ఎల్‌ఓసి చెక్కును అందజేశారు. అనారోగ్యానికి గురైన మన్నె భీమారెడ్డి హైదరాబాదులోని నిమ్స్ ఆస్పత్రిలో వైద్యం చేయించుకుంటున్నాడు. స్థానిక నాయకులు మన్నె నర్సిరెడ్డి, ముద్దంగుల నరసింహ, అంతటి ధనరాజ్‌గౌడ్ విజ్ఞాపన మేరకు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదివారం రూ.2.75 లక్షల ఎల్‌ఓసి చెక్కును భీమారెడ్డి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మునుగోడు నియోజకవర్గ నాయకులు ముద్దంగుల నరసింహ, అంతటి ధనరాజ్‌గౌడ్ మన్నె నర్సింహారెడ్డి, ఏనుగు జంగారెడ్డి,దోనూరు రవీందర్ రెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థుల చైతన్యమే.. లక్ష్యాలను నిర్దేశిస్తుంది

- ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర మాజీ అధ్యక్షులు కల్లూరి మల్లేశం, భువనగిరి పట్టణ ఎస్సై నాగరాజు
- జిల్లా వ్యాప్తంగా ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్టులు

నవతెలంగాణ-భువనగిరి


భువనగిరి

విద్యార్థుల చైతన్యవంతమే వారి లక్ష్యాలను సాధించేదిశగా బాటలు వేస్తుందని ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర మాజీ అధ్యక్షులు కల్లూరి మల్లేశం, భువనగిరి పట్టణ ఎస్సై నాగరాజు అన్నారు. ఆదివారం భువనగిరి జిల్లా కేంద్రంలో ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థుల జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ ను శ్రీ వైష్ణవి జూనియర్ కాలేజ్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథులుగా హాజరై పరీక్ష ప్రశ్నాపత్రాన్ని ఆవిష్కరించి అనంతరం మాట్లాడారు. విద్యార్థులు ప్రస్తుత పోటీ ప్రపంచంలో అందరూ చైతన్యవంతంతో, విద్యార్థి జీవిత ప్రయాణాన్ని కొనసాగించాలని కోరారు. విద్యార్థుల అధ్యయన సాధన నిరంతరం కొనసాగిస్తే అనుకున్న లక్ష్యాన్ని నెరవేరుస్తారని అన్నారు. విద్యార్థులు ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలని వారన్నారు. పదవ తరగతి విద్యార్థుల జీవిత గమనాన్ని నిర్ణయిస్తుందన్నారు. అందుకే



ఆలేరు టౌన్‌లో..

విద్యార్థులంతా క్రమశిక్షణతో చదువుకొని పై చదువుల కోసం ముందుకు వెళ్లాలన్నారు. ఈ టాలెంట్ టెస్ట్ మీలో ఉన్న భయాన్ని పోగొట్టి మీలో ఉన్న ప్రతిభను వెలికి తీయడం కోసమే ఈ టాలెంట్ టెస్ట్ లు ఉపయోగపడతాయన్నారు. ఈ పోటీ ప్రపంచంలో విద్యార్థులుగా మీరు అగ్రభాగాన నిలబడాలని ఎస్‌ఎఫ్‌ఐ మీకు గుర్తు చేస్తూ త్వరలో జరగనున్న వార్షిక పరీక్షలకు సిద్ధం చేయడం కోసమే ఈ టాలెంట్ నిర్వహించిందన్నారు. విద్యార్థులు చిన్నతనంలోనే చెడు అలవాట్లకు బానిస కావద్దని మంచి చెడులను అర్థం చేసుకోవాలన్నారు. చిన్న చిన్న వాటికి మనస్థాపన చెందవద్దని మంచి ఆలోచనను అభివృద్ధి చేసుకోవాలని విద్యార్థులకు తెలిపారు . విద్యార్థులు ముందున్నటువంటి వార్షిక పరీక్షల్లో మీ యొక్క ప్రతిభను కనబరిచాలని వారు అన్నారు. ఎస్‌ఎఫ్‌ఐ అధ్యయనం పోరాటం అని ఆచరణాత్మక నినాదాలు ముందుకు తీసుకెళ్తూ విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకతను తీసి వెన్ను తట్టి ప్రోత్సహిస్తుందన్నారు. విద్యారంగ సమస్యల పరిష్కారానికి అనునిత్యం అధ్యయనం పోరాటంతో ముందుకు వెళుతుందని వారు అన్నారు. విద్యార్థులంతా భవిష్యత్తు కోసం మంచి ఆదర్శాలను మంచి లక్ష్యాలను ఎంచుకొని అందరి కలలను నిజం చేసే విధంగా మీ ప్రయాణం కొనసాగించాలని వారు విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ



చౌటుప్పల్‌లో..

కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర మాజీ అధ్యక్షులు కల్లూరి మల్లేశం టస్మ జిల్లా అధ్యక్షులు పగిడాల జలంధర్ రెడ్డి, ప్రైవేట్ జూనియర్ కాలేజ్ ల ఉమ్మడి జిల్లా కార్యదర్శి మధిర మల్లేశం, ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి వనం రాజు, పట్టణ అధ్యక్షులు ఈర్ల రాహుల్, ఎస్‌ఎఫ్‌ఐ గర్ల్స్ జిల్లా కన్వీనర్ కుకుట్ల శివాని కో కన్వీనర్ సిరికొండ భవ్య, సిరికొండ కావ్య, పట్టణ ఉపాధ్యక్షులు ఎండి నేహాల్, ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు పడాల శివ, మహేష్, మనోజ్, వెంకట్, శ్రీధర్, కళాశాల లెక్చరర్స్ బృందం, పట్టణ వివిధ స్కూల్ ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆలేరుటౌన్:

టాలెంట్ టెస్ట్ పరీక్షలు విద్యార్థుల సరోజనాత్మకతను వెలికి తేస్తాయని ఎస్‌ఎఫ్‌ఐ మాజీ నాయకులు దాసి శంకర్, ఎస్సార్ కళాశాల ప్రిన్సిపాల్ నాలం అయ్యప్ప అన్నారు. ఆలేరు పట్టణంలోని ఆదివారం విఆర్ జూనియర్ కళాశాలలో ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు జిల్లాస్థాయి టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు తమ పాఠ్యాంశాలను, బట్టి పట్టకుండా శాస్త్రీయ పద్ధతులు అలవర్చుకోవాలని, చదువుకోవడం అంటే కష్టపడడం కాదు, ఇష్టంగా చదువుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆవాజ్ జిల్లా అధ్యక్షులు ఎంఏ ఇగ్బాల్,ఎస్.ఎఫ్.ఐ జిల్లా సహాయ కార్యదర్శి కాసుల నరేష్, మండల అధ్యక్ష కార్యదర్శులు కందుల నాగరాజు, కంతి విక్రమ్, సభ్యులు కామిని ప్రణయ్, సంగి కృష్ణ, ప్రదీప్ కుమార్, శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

వలిగొండ:

ఎస్‌ఎఫ్‌ఐ వలిగొండ మండల కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు ఎస్‌ఎఫ్‌ఐ జిల్లాస్థాయి టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీ వెంకటేశ్వర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుంకోజు భాస్కర్ పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు పాఠ్యపుస్తకాలతో పాటు అనేక అభ్యుదయ పుస్తకాలు చదవాలన్నారు ఉద్యమాలతో పాటు విద్యార్థులకు ప్రతిభ


వలిగొండలో..

పరీక్షలు నిర్వహించడం వారిలో ఉన్న సృజనాత్మకత వెలికితీసేందుకు ఎస్‌ఎఫ్‌ఐ టాలెంట్ టెస్ట్ చాలా ఉపయోగపడుతుందన్నారు అదే విధంగా ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు మాట్లాడుతూ ఎస్‌ఎఫ్‌ఐ విద్యారంగ సమస్యలపై పోరాడడం కాకుండా పరీక్షల పై అవగాహన పెంపొందించేందుకు వారిలో ఉన్న భయాన్ని తీసేసి ప్రతిభను వెలికి తీసేందుకు ఈ టాలెంట్ టెస్ట్ ప్రతి సంవత్సరం నిర్వహించడం జరుగుతుందన్నారు టాలెంట్ టెస్టులో సుమారు 200కు పైగా విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారని తెలిపారు త్వరలో మండల వ్యాప్తంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థినిలకు ర్యాంకులు తీసి షీల్డ్ అందించడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా నాయకులు వేముల జ్యోతిబాస్ పాలేపాక విష్ణు,బోలుగుళ్ళ కావ్య బుగ్గ ఉదయ్ కిరణ్ వేములకొండ వంశీ ఎస్,కే ఫర్దిన్, మైసొల్ల నరేందర్, డి. నేహ, సాయి, విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బొమ్మలరామారం:

మండల కేంద్రంలో వివిధ స్కూల్స్‌లో 10వ తరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ నిర్వహించడం జరిగింది. టాలెంట్ టెస్ట్ పేపర్లను ప్రిన్సిపల్ శ్రీశైలం చేతుల మీదుగా విద్యార్థులకు అందించారు. అనంతరం ప్రిన్సిపల్ శ్రీశైలం మాట్లాడుతూ విద్యార్థులకు ఇలాంటి టాలెంట్ టెస్ట్ నిర్వహించడం చాలా అభినంద`నీయమని, ముఖ్యంగా ఎస్‌ఎఫ్‌ఐ మిత్రులకు అభినందనలు తెలిపారు. త్వరలో జరగనున్న పబ్లిక్ పరీక్షలకు విద్యార్థుల్లో ఉన్న భయం పోగొట్టేందుకు, వారిలో దాగి ఉన్న నైపుణ్యతను వెలికి తీయడానికి ఈ టాలెంట్ టెస్ట్ ఎంతో


బొమ్మలరామారంలో..

దోహదపడుతుందని అన్నారు. చాలామంది విద్యార్థులు పరీక్షలు అనగానే భయం మొదలవుతుంది, ఆ భయంతో ఫెయిల్ అవుతానో పాస్ అవుతానో అని మానసిక ఒత్తిడికి గురవుతున్నారని, అలాంటి ఒత్తిడిని తగ్గించడానికి ఈ టాలెంట్ టెస్ట్ ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ మండల నాయకులు అఖిల్, గణేష్, రాజశేఖర్, జశ్వంత్, సంపత్, భారత్, వెంకటేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

చౌటుప్పల్:

చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని మాతృశ్రీ డిగ్రీ కళాశాలలో ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో ఆదివారం పదో తరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. టాలెంట్ టెస్ట్ ప్రశ్నాపత్రాలను మాతృశ్రీ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ బి.మహేందర్‌రెడ్డి, ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా ఉపాధ్యక్షులు పల్లె శివకుమార్ విడుదలచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా విద్యార్థుల్లో ప్రతిభను వెలికితీసేందుకు ఎస్‌ఎఫ్‌ఐ టాలెంట్ టెస్ట్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. పబ్లిక్ పరీక్షలపై విద్యార్థుల్లో ఉన్న భయం పోవడానికి టాలెంట్ టెస్ట్ ఎంతో దోహదం చేస్తుందన్నారు. ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో విద్యార్థుల సమస్యలపై సమరశీల పోరాటాలు నిర్వహిస్తూనే విద్యార్థులను చైతన్యపరిచేందుకు అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. త్వరలో జరిగే పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు విద్యార్థులు బాగా చదివి ఉత్తీర్ణత సాధించి, అనుకున్న లక్ష్యాలను సాధించాలని తెలిపారు. విద్యార్థులకు సమస్యలు వస్తే పోరాడేందుకు నిరంతరం ఎస్‌ఎఫ్‌ఐ సిద్ధంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు దాసరి ప్రకాశ్, సాతిరి మనోజ్, మండల నాయకులు లింగస్వామి, రాము, విక్రమ్, నాగేశ్, లక్ష్మణ్, శిరీష, ఫర్హాన్ పాల్గొన్నారు.

మేడారం జాతర సందర్భంగా బస్సుల కొరత

నవతెలంగాణ-భువనగిరి



తెలంగాణ రాష్ట్ర మహా కుంభమేళాగా పేరొందిన మేడారం జాతరను పురస్కరించుకుని యాదగిరిగుట్ట డిపో నుండి 60 బస్సులు, 160 మంది ఉద్యోగులు జాతర స్పెషల్ డ్యూటీపై వెళుతున్న కారణంగా ప్రయాణికులు అర్థం చేసుకొని సహకరించాలని యాదగిరిగుట్ట డిపో మేనేజర్ బి శ్రీనివాస్ ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. ఈనెల 18 నుండి 25 వరకు వారం రోజుల పాటు యాదగిరిగుట్ట డిపో పరిధిలో కేవలం 30 బస్సులు మాత్రమే నడుస్తాయని ఆయన తెలిపారు. బస్సుల, సిబ్బంది కొరత వల్ల కలిగే అసౌకర్యాన్ని ప్రయాణికులు, విద్యార్థులు, పరిసర గ్రామాల ప్రజలు, యాదగిరిగుట్ట దైవదర్శనం కోసం వచ్చే భక్తులు అర్థం చేసుకోవాలన్నారు. ఆర్టీసీకి సహకరించాలని ఆయన కోరారు.

విజయ సంకల్పయాత్రను జయప్రదం చేయండి

నవతెలంగాణ-రామన్నపేట



నకిరేకల్ నియోజకవర్గంలో ఈనెల 20 నుండి ప్రారంభం కానున్న విజయ సంకల్ప యాత్రను జయప్రదం చేయాలని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి, నకిరేకల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ నకిరేకంటి మొగులయ్య కోరారు. ఆదివారం మండల కేంద్రంలో ఆ పార్టీ మండల కమిటీ సమావేశం మండల అధ్యక్షులు తాటిపాముల శివకృష్ణ గౌడ్ అధ్యక్షతన నిర్వహించారు. తెలంగాణలో 17 ఎంపీ సీట్ల గెలుపే లక్ష్యంగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కేంద్ర మంత్రి జి కిషన్‌రెడ్డి విజయసంకల్పయాత్ర భువనగిరి పార్లమెంట్ పరిధిలో నిర్వహిస్తున్నరాన్నారు. ఈ సమావేశంలో ఆ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు కన్నెకంటి వెంకటేశ్వరచారి, అసెంబ్లీ కో కన్వీనర్ మాడూరి ప్రభాకర్ రావు, పల్లపు దుర్గయ్య దావనూరి వెంకటేష్, రచ్చ ఆనంద్, మద్దెలపూరి ఐలయ్య, రాపోలు నరేష్, బండా మధుకర్ రెడ్డి, బట్టే రమేష్, జల్లా లక్ష్మీనారాయణ, రాపోలు స్వామి, తాటిపాముల లింగస్వామి, రాపోలు అరవింద్, ముత్యాల స్వామి, దావునూరి అజయ్, చెరుపల్లి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-రామన్నపేట

స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం ఆదివారం మండలంలోని ఇంద్రపాలనగరం గ్రామానికి చెందిన అంబటి కనకయ్య కుమారుడి వివాహానికి, శోభనాద్రిపురం గ్రామానికి చెందిన బొడిగె రమేష్ వివాహానికి, కొమ్మాయిగూడెం గ్రామానికి చెందిన అంతటి నరసింహ కుమారుడి వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గంగుల వెంకట రాజారెడ్డి, పున్న జగన్మోహన్, పూస బాలకిషన్, బత్తుల కృష్ణ గౌడ్, ఎంపీటీసీ లు తిమ్మాపురం మహేందర్ రెడ్డి, పూస బాలమణి బాలనరసింహ, పోతరాజు సుధాకర్, గుత్త నరసింహారెడ్డి, పల్లపు రాములు, ఎండి అక్రమ్, బండ దామోదర్ రెడ్డి, అంజిరెడ్డి, కూనూరు కృష్ణగౌడ్, గర్దాసు సురేష్, తదితరులు ఉన్నారు.



పలు కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు పట్టణంలో పలు కుటుంబాలను ఆదివారం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పరామర్శించారు. ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. పట్టణానికి చెందిన కర్రె ఆంజనేయులు మృతిచెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి, ఆర్థిక సహాయం అందజేసారు. ఆలేరు మండల ఆంధ్రజ్యోతి సీనియర్ రిపోర్టర్ గుండె సంబంధిత చికిత్స అనంతరం ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న సందర్భంగా బీర్ల ఐలయ్య వారిని పరామర్శించారు.

ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-రామన్నపేట



మండలంలోని బోగారం గ్రామానికి చెందిన దుబ్బాక ప్రసాద్ గౌడ్ గత కొన్నాళ్లుగా అనారోగ్యానికి గురై వైద్య పరీక్షలు చేయించుకోలేని స్థితిలో ఉండగా.. ప్రముఖ వ్యాపారవేత్త కూనూరు సాయికుమార్ గౌడ్ ఆదివారం వైద్యఖర్చుల నిమిత్తం 5వేల రూపాయల ఆర్థికసహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కూనురు రాజు గౌడ్, నరేష్ గౌడ్, కడారి లక్ష్మణ్, ఎస్కే మోహిన్, కందగట్ల భాస్కర్, బైకాని మల్లేష్, రాపోలు నాగరాజ్, అంతటి సంపత్ తదితరులు పాల్గొన్నారు.



గుండె వైద్య శిబిరం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు పట్టణంలో ఆదివారం అర్పిత నర్సింగ్ హెూమ్ డాక్టర్ ప్రభాకర్ ఆస్పత్రి ఆవరణలో, రాఘవ స్వచ్ఛంద సేవాసంస్థ అధ్యక్షులు పులిపలుపుల మహేష్ ఆధ్వర్యంలో యశోద హాస్పిటల్ హైదరాబాద్‌చే, పట్టణ ప్రజలకు ఉచిత వైద్య శిబిరం డాక్టర్లచే నిర్వహించారు. యశోద హాస్పిటల్ నలుగురు డాక్టర్లు డాక్టర్ సునీల్, ఆర్తో డాక్టర్ రవి గుండె నిపనులతో రక్త పరీక్ష ఈసీజీ టుడికో పరీక్షలు నిర్వహించారు రాఘవ స్వచ్ఛంద సేవ సభ్యులు కళ్యాణ్ జితేందర్, నరసింహారాజు, మొరిగాడి ఉపేందర్, రక్తదాన శిబిరం నిర్వహించారు. శిబిరంలో సుమారు 39 మంది రక్తదానం నిర్వహించారు. అన్ని దానాల కన్నా ప్రాణదానం మిన్నా అని రక్త దానం చేయాలని యువకులకు పులిపలుపుల మహేష్ కోరారు. ఈ కార్యక్రమంలో రాఘవ స్వచ్ఛంద సేవా సభ్యులు జితేందర్, నరసింహ, రాజు, మోరిగాడి ఉపేందర్, కళ్యాణ్, సేవాసంస్థ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్టు లెక్చరర్ల అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా అంజయ్య

నవతెలంగాణ-అడ్డగూడూరు



రాష్ట్ర ప్రభుత్వ వృత్తి విద్య జూనియర్ కళాశాల కాంట్రాక్టు లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా అడ్డగూడూరు మండల పరిధిలోని డి రేపాక గ్రామానికి చెందిన చిప్పలపల్లి అంజయ్య నియమిస్తున్నట్టు రాష్ట్ర అధ్యక్షులు కొలిపాక మధు, జెనరల్ సెక్రటరీ డా, ప్రవీణ్ కుమార్ నియామక పత్రం అందజేసినట్లు చిప్పలపల్లి అంజయ్య మండల కేంద్రంలో ఆదివారం విలేకరుల సమావేశంలో తెలిపారు. అంజయ్య మాట్లాడుతూ మోత్కూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ఎం పి ఎచ్ డబ్ల్యూ డిపార్ట్మెంట్ లో కాంట్రాక్టు జె ల్ గా పని చేస్తున్నాను, అలాగే నల్గొండ ప్రభుత్వ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో పనిచేస్తున్న కే గౌతమ్ రాథోడ్ ను జాయింట్ సెక్రటరీగా ,ఎగ్జిక్యూటివ్ నెంబర్ గా ప్రభుత్వ జూనియర్ కళాశాల బోనగిరి లో పనిచేస్తున్న జి మల్లయ్య ను నియమించినట్లు చిప్పలపల్లి అంజయ్య తెలిపారు.



నల్లపోచమ్మ పుష్కర వార్షికోత్సవం

నవతెలంగాణ-భువనగిరి

స్థానిక పోచమ్మ వాడలోని శ్రీ నల్లపోచమ్మ తల్లి ఆలయపు పుష్కర వార్షికోత్సవం ఆదివారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఉదయం 7 గంటల నుండి ఉత్సవ విగ్రహాల ఊరేగింపు, జలాధివాసము, గోపూజ, గణపతి పూజ, పుణ్యాహవాచనము, రక్షాబంధనము, పంచగవ్య ప్రాశానము, అఖండ దీపారాధన, అమ్మవారికి అభిషేకము, సర్వతోభద్ర వాస్తు క్షేత్రపాలక యోగిని నవగ్రహ మండపారాధన, కలశ స్థాపన, కుంకుమార్చన, అగ్ని ప్రతిష్ట ,గణపతి హెూమం, అమ్మవారికి మూలమంత్రాలతో లలితా హెూమము ఘనంగా నిర్వహించడం జరిగినది భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు.

ట్రినిటీలో వార్షికోత్సవ వేడుకలు



నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని ట్రినిటీ పాఠశాల 15వ వార్షికోత్సవ వేడుకలను శనివారం రాత్రి ట్రినిటీ క్రీడా ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన సాంస్కృతిక నృత్యాలు పలువురిని అలరించాయి. వివిధ రంగాల్లో జాతీయ, రాష్ట్ర, జిల్లా స్థాయిలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమానికి చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతిప్రజ్వలన చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. ట్రినిటీ పాఠశాల 2007లో ప్రారంభమై నేడు దినదినంగా ఎంతో అభివృద్ధి చెంది కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ఫలితాలు సాధిస్తుందని తెలిపారు. ప్రతి



సంవత్సరం 10/10 ఎస్‌జీపీఏ సాధించిన విద్యార్థులకు తన వంతుగా ఆర్థికసాయం అందజేస్తున్నానని తెలిపారు. విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. ప్రతి విద్యార్థి క్రమశిక్షణ, సంస్కారంతో ముందుకు వెళ్లాలని సూచించారు. విద్యతోపాటు క్రీడల్లో రాణించాలని కోరారు. పై చదువులకు వెళ్లి బాగా చదివి తల్లిదండ్రులు, గురువులు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో డీటీఓ గంటా రవీందర్, ప్రకృతి వైద్యులు కె.రామచంద్రారావు, గాంధీ గ్లోబల్ చైర్మన్ గున్నా రాజేందర్‌రెడ్డి, ట్రస్మా ప్రధానకార్యదర్శి యానాల ప్రభాకర్‌రెడ్డి, మున్సిపల్ వైస్‌చైర్మన్ బత్తుల శ్రీశైలంగౌడ్, పాఠశాల చైర్మన్ కేవీబీ కృష్ణారావు, ప్రిన్సిపాల్ డాక్టర్ ఉజ్జిని మంజుల, కౌన్సిలర్ ఎమ్‌డి.బాబా షరీఫ్, బొడిగె బాలకృష్ణగౌడ్, ఢిల్లీ మాధవరెడ్డి, బొబ్బిళ్ల మురళి, దూడల బిక్షంగౌడ్, బాతరాజు సత్యం, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కవి కాలంతో పాటూ నడవాలి



నవతెలంగాణ-భువనగిరిరూరల్

కవి సామంతర కాలాన్ని అధ్యయనం చేస్తూ దానితోపాటు కలిసి అడుగులు వేసినప్పుడే అత్యుత్తమ కవిత్వాన్ని అందించగలుగుతాడని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రజాకవి పురస్కార గ్రహీత కోట్ల వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. ఆదివారం రాయగిరి ఉన్నత పాఠశాల ఆవరణలో భువనగిరికి చెందిన కవి విశ్రాంత ఉపాధ్యాయులు తోట వెంకటేశ్వరరావు వచన కవితా సంపుటి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కోట్ల వెంకటేశ్వర రెడ్డి హాజరై, గ్రంధాన్ని ఆవిష్కరించి , మాట్లాడారు. తెలుగు ఇంగ్లీష్ భాషల్లో మంచి ప్రావీణ్యత కలిగిన తోట వెంకటేశ్వరరావు గత కొన్ని దశాబ్దాలుగా మంచి కవిత్వం రాస్తూ వస్తున్నారని, ఆ క్రమంలో భిన్న వస్తువులను తీసుకొని తనదైన శైలిలో మంచి కవిత్వం రాస్తూ సాహిత్య ప్రియుల అభిమానాన్ని చిరగొంటున్న ఘనత తోట వెంకటేశ్వరరావుకు దక్కుతుందన్నారు. జిల్లా రచయితల సంఘం ప్రచార భారతి సంయుక్త నిర్వహణ నిర్వహించిన ఈ గ్రంథ ఆవిష్కరణ కార్యక్రమానికి రచయితల సంఘం అధ్యక్షులు డాక్టర్ పోరెడ్డి రంగయ్య అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమంలో చాలా కుల శ్రీకాంత్, దేవినేని అరవిందరాయుడు, పెసరు లింగారెడ్డి, బండారు జయశ్రీ, డాక్టర్ పాండాల మహేశ్వర్, గజ్జల రామకృష్ణ, బండి సూర్యారావు పలువుల సతీష్ , బాలకొండ శ్రీరాములు, అనిత పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మంత్రి ఉత్తమ్‌పై తప్పుడు పోస్ట్ చేసిన వ్యక్తి అరెస్టు

నవతెలంగాణ-కోదాడరూరల్

తెలంగాణ రాష్ట్ర నీటి పారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పై సోషల్ మీడియాలో తప్పుడు పోస్టు పెట్టిన వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేసిన సంఘటన శనివారం రాత్రి చోటుచేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కోదాడకు చెందిన రైస్ మిల్లర్ నీలా సత్యనారాయణ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఎంపీగా ఉన్న సమయంలో ఒక లేఖ రాసినట్టు, ఆ లేఖలో ఆయన మిల్లుకు సీఎంఆర్ ధాన్యం కేటాయించాలని కలెక్టర్‌కు ఎంపీ ఉత్తమ్ రికమండ్ చేసినట్లు సారాంశంతో కూడిన లేఖను ఈనెల 3 వ తేదీన సదరు మిల్లర్ ఒక వాట్సాప్ గ్రూపులో పెట్టాడు. తాను అలాంటి లేఖ ఏది ఇవ్వలేదని మంత్రి స్పష్టం చేయడంతో పాటు ఈ పోస్టు మంత్రి ప్రతిష్టకు భంగం కలిగించేలా ఉందని కోదాడకు చెందిన గింజల రమణారెడ్డి దీనిపై కోదాడ పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు.దీనిపై కేసు నమోదు చేసిన పోలీసులు నీలా సత్యనారాయణ ను శనివారం రాత్రి అరెస్ట్ చేసి న్యాయమూర్తి ముందు హాజరుపర్చారు.న్యాయమూర్తి వ్యక్తిగత పూచీకత్తుపై బెయిల్ మంజూరు చేశామని సీఐ రాము తెలిపారు.

దేశాభివృద్ధిలో విద్యార్థుల పాత్ర కీలకం

- ఇంపాక్ట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నూనె సుదర్శన్

నవతెలంగాణ-నల్గొండటౌన్

దేశాభివృద్ధిలో విద్యార్థుల పాత్ర చాలా ఉందని, వారిని ఉన్నత శిఖరాలకు చేర్చడమే ఇంపాక్ట్ లక్ష్యమని ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నూనె సుదర్శన్ అన్నారు.ఇంపాక్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం జిల్లాకేంద్రంలోని ఓ ప్రయివేట్ ఆస్పత్రిలో జరిగిన ఉచిత శిక్షణా ముగింపు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.విద్యార్థులు, యువతను సన్మార్గంలో నడిపించి వారిని ఉన్నత శిఖరాలకు చేరే విధంగా ప్రభావితం చేయాలంటే మోటివేషనల్ కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయన్నారు.ఇంపాక్ట్ సంస్థ ఆధ్వర్యంలో నెలరోజులు ఆన్‌లైన్‌లో శిక్షణాతరగతులు నిర్వహించామన్నారు.ఇంటికో స్పీకర్ ఊరికి ట్రైనర్ అనే నినాదం ఇంపాక్ట్ సంస్థ యొక్క ముఖ్య ఉద్దేశమన్నారు. అనంతరం ప్రముఖ డాక్టర్ సుచరిత పాల్గొని శిక్షణ పొందిన మోటివేషనల్ స్పీకర్లకు సర్టిఫికెట్లు అందజేశారు.

వైద్యో నారాయణ హరి

- నిస్వార్థంగా సేవలందించినప్పుడే దేవుడు కూడా తోడుగా ఉంటాడు
- ప్రజలతో మమేకమై వారికి సేవ చేయాలన్నదే నా ఉద్దేశం
- నాకు ఆ గుర్తింపు ఉంది కాబట్టే ఈ అవకాశం
- గ్రూప్ వర్క్ చేయాలి.. బాధ్యతలు సక్రమంగా నిర్వర్తించాలి.. వారిపై నా పర్యవేక్షణ ఉంటుంది
- హక్కులు, బాధ్యతలపై ప్రజలకు అవగాహన కల్పిస్తాం
- చెప్పినా వినకుంటే కఠినతరమైన చర్యలు..
- ఉన్నతాధికారులకు నివేదికలు
- కర్నూలు, మెదక్, ఆర్మీలో పని చేసిన అనుభవం ఉంది
- జీజీహెచ్ నూతన సూపరింటెండెంట్ విట్టల్ భవాని శంకర్ నిత్యానంద్



నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

దేవుని ఆశీర్వాదం.. తల్లిదండ్రుల దీవెనలతో ఈ స్థాయికి వచ్చాను. ప్రజలతో మమేకమై వారికి సేవ చేయాలనేదే నా ఉద్దేశం. ఇప్పటికే నాలుగు శాఖల విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తిస్తున్నాను. అందులో సక్సెస్ అయ్యాను. అందువల్లే సూపరింటెండెంట్ గా నాకు అవకాశం వచ్చింది. ప్రతి ఒక్కరు గ్రూప్ వర్క్ చేయాలి.. బాధ్యతలు సక్రమంగా నిర్వహించాలి. వారిపై నా పర్యవేక్షణ ఉంటుంది. హక్కులు, బాధ్యతలపై ప్రజలకు అవగాహన కల్పిస్తాం. చెప్పినా వినకుంటే కఠినతరమైన చర్యలు.. ఉన్నతాధికారులకు నివేదికలు పంపిస్తాం. కర్నూలు, మెదక్, ఆర్మీలో పని చేసిన అనుభవం నాకు ఉంది. అని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ గా నూతనంగా అదనపు బాధ్యతలను తీసుకున్న మెడికల్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ విట్టల్ భవాని శంకర్ నిత్యానంద్ పేర్కొన్నారు. ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి సూపరింటెండెంట్‌గా అదనపు బాధ్యతలు తీసుకున్న నిత్యానంద్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి సంబంధించిన పలు అంశాలపై 'నవతెలంగాణ'తో ప్రత్యేకంగా మాట్లాడారు. పలు విషయాలను వెల్లడించారు. అయితే గతంలోని సూపరింటెండెంట్ లు బాధ్యతారహిత్యంగా విధులను నిర్వర్తించారని ప్రజలు తెలుసుకున్నారు. మరి ఇప్పుడు పూర్తిస్థాయి బాధ్యతలతో తాత్కాలిక సూపరింటెండెంట్‌గా విధుల్లో చేరిన డాక్టర్ విబి నిత్యానంద్ సక్రమంగా, బాధ్యతాయుతంగా విధులు నిర్వహించి అటు ప్రజల దృష్టిలో ఇటు ప్రభుత్వ దృష్టిలో మన్ననలు పొందుతారని ఆశిద్దాం.

మీ ఫస్ట్ అపాయింట్మెంట్ ఎక్కడ? ఎప్పుడు జరిగింది?

గాంధీ మెడికల్ కళాశాలలో 1993 సెప్టెంబర్ లో పిహెచ్సి మెడికల్ ఆఫీసర్ గా జాయిన్ అయ్యాను.

ఎక్కడెక్కడ ఏ ప్రాంతాల్లో పనిచేశారు ?

హైదరాబాద్, కర్నూలు, మెదక్, ఆర్మీ మెడికల్ కళాశాలలో అసోసియేట్ ప్రొఫెసర్ గా పని చేశాను.

నల్లగొండకు ఎప్పుడు వచ్చారు? ఎంత కాలం నుండి ఇక్కడ పని చేస్తున్నారు?

గాంధీ మెడికల్ కళాశాలలో 1993లో పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్‌గా జాయిన్ అయిన తర్వాత అక్కడ విధులు నిర్వహిస్తూనే పీజీ పూర్తి చేశా. 2011లో కర్నూలు మెడికల్ కళాశాల అసోసియేట్ ప్రొఫెసర్‌గా, 2013-14 లో ఉస్మానియా మెడికల్ కళాశాలలో అసోసియేట్ ప్రొఫెసర్‌గా పనిచేశాను. 2019వ సంవత్సరంలో ప్రొఫెసర్‌గా పదోన్నతి ఆ వెంటనే నల్లగొండ మెడికల్ కళాశాలకు వచ్చి పైథాలజీ హెచ్వోడిగా బాధ్యతలు తీసుకున్నా.

మీరు పుట్టిన ప్రాంతం? విద్యాభ్యాసం?

బెంగళూరులో పుట్టాను. ఐదవ తరగతి వరకు హైదరాబాద్‌లోని ఏరోనాటికల్ స్కూల్, ఆరు నుండి ఇంటర్ వరకు కెవీఎస్ లో, ఉస్మానియా యూనివర్సిటీలో ఎంబీబీఎస్ పూర్తి చేశాను.

చార్జి తీసుకున్నారు కదా అడ్మినిస్ట్రేషన్‌పరంగా అనుభవం ఉందా?

నేను ఇప్పటికే నాలుగు విభాగాల బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తున్నా.పైథాలజీ డిపార్ట్మెంట్‌కు హెడ్‌గా ఉంటూ, మరోపక్క విద్యార్థులకు పాఠాలు చెబుతూ, బ్లడ్‌బ్యాంక్ నిర్వహణను పర్యవేక్షిస్తూ, అకాడమిక్ సెక్షన్ నిర్వహణలోను సక్సెస్ అయ్యాను. అందువల్లే సూపరింటెండెంట్‌గా అదనపు బాధ్యతలు అప్పగించారు.

చాలాకాలంగా అనేక ఫిర్యాదులు వస్తున్నాయి ఏ విధంగా అధిగమిస్తారు?

చాలా కాంప్లికేటెడ్ ప్రాంతాలలో పనిచేసిన అనుభవం నాకు ఉంది. ఆ అనుభవంతో ఆత్మవిశ్వాసం దృఢమైనది. కర్నూలులోని కుల్చారం, మెదక్‌లోని తిరుమలగిరి, ఆర్మీలో ఐదు సంవత్సరాలు అసోసియేట్ ప్రొఫెసర్‌గా పని చేశాను. స్టాఫ్ అందరితో కలిసి గ్రూప్‌వర్క్ చేస్తూ నాకున్న ఆత్మవిశ్వాసంతో సమస్యలను అధిగమించేందుకు కృషి చేస్తా. వైద్యో నారాయణ హరి అంటారు. వైద్య వృత్తిలో నిస్వార్థంగా నేను సేవలు అందించినప్పుడే దేవుడు కూడా తోడుగా ఉంటాడు. ఆ విధంగా నేను చేశాను. ఆ గుర్తింపు ఉంది కాబట్టే నాకు ఈ అవకాశం వచ్చింది.

ఆస్పత్రిలో మందుల లేమి ? వైద్యులు అందుబాటులో ఉండకపోవడం? చిన్నారుల మరణాలు వాటిపై తీసుకుంటున్న చర్యలు..?

ఇకనుండి ఎవరి బాధ్యతలను వారు సమర్థవంతంగా నిర్వహించాలి. దానికి కావాల్సిన సలహాలు, సూచనలు ఇస్తాం. వారిపై పర్యవేక్షణ కూడా ఉంటుంది.అయినా కూడా నిర్లక్ష్యం వహిస్తే కఠినతరమైన చర్యలు తీసుకుంటాం. **ఉన్నతాధికారులకు నివేదికలు పంపిస్తాం.**

వైద్యం చేయించుకునే క్రమంలో ప్రజలు కూడా వారి విధులు, బాధ్యతలు, హక్కులు తెలుసుకునేలా అవగాహన కల్పిస్తాం. అటు సంబంధిత అధికారుల మీద పర్యవేక్షణ, ఇటు ప్రజలకు అందాల్సిన సౌకర్యాలు, వసతులు కల్పించే విధంగా చర్యలు తీసుకుంటాం.

డాక్టర్ కావాలని మీరు ఎందుకు అనుకున్నారు?

దేవుని ఆశీర్వాదం, తల్లిదండ్రుల దీవెనలతో ఈ స్థాయిలో ఉన్నాను.మ్యాథ్స్ వైపు వెళ్లాలనుకున్న తల్లిదండ్రుల కోరిక మేరకు వైద్య వృత్తిలోకి. ప్రజలతో ఉండాలని, వారికీ సేవ చేయాలనేదే నా ఉద్దేశం.

కొనసాగుతున్న బాలబాలికల సబ్ జూనియర్ కబడ్డీ పోటీలు



నవతెలంగాణ-చింతలపాలెం

తెలంగాణ రాష్ట్ర 33వ బాలబాలికల సబ్ జూనియర్ కబడ్డీ పోటీలు కొనసాగుతున్నాయని టోర్నమెంట్ ఆర్గనైజేషన్ సెక్రెటరీ మోర్తాల నాగిరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలో నీటిపారుదల శాఖ మంత్రి కేప్టన్ ఎన్.ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలంగాణ రాష్ట్ర 33వ బాలబాలికల కబడ్డీ పోటీలు రెండవరోజు కొనసాగుతున్నాయని తెలిపారు.ఈ టోర్నమెంట్‌లో తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాల నుండి జిల్లాకు ఒక బాలురు, ఒక బాలికల జట్లు, పాల్గొన్నాయని, మొత్తం 66 జట్లు పాల్గొన్నాయన్నారు.ఈ కార్యక్రమంలో కబడ్డీ క్రీడాకారులు సీఐ ఆర్ గోపి,దేవర రవి, ఆయా జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు, అంపైర్లు, కోచ్‌లు, క్రీడాకారులు, క్రీడాభిమానులు పాల్గొన్నారు.

భయాన్ని పోగొట్టేందుకే టాలెంట్ టెస్ట్



- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్

నవతెలంగాణ-మిర్యాలగూడ

విద్యార్థుల్లో నెలకొన్న పరీక్షల భయాన్ని తొలగించేందుకు టాలెంట్ టెస్టులు దోహదపడతాయని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, టూ టౌన్ ఎస్ఐ కృష్ణయ్య అన్నారు. పట్టణంలోని బక్కలవాడి స్కూల్ సెంటర్లలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆదివారం ప్రతిభా పరీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులందరూ జరగబోయే పదో తరగతి పబ్లిక్ పరీక్షల కంటే ముందు ఇలాంటి పరీక్షలను సద్వినియోగం చేసుకుంటే భయం తొలగిపోతుందన్నారు. ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం ఎప్పుడు పోరాటాలకే కాకుండా ఇలాంటి ప్రతిభా పరీక్షలు నిర్వహించడం. హర్షించదగ్గ విషయం అన్నారు. విద్యార్థులు మత్తు పదార్థాలకు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని గుట్కా పాను ఇలాంటి చెడు అలవాట్లను దరిచేరనీయకుండా మంచి క్రమశిక్షణ భావంతో మెలగాలని కోరారు. భవిష్యత్తులో జరగబోయే పదో తరగతి పరీక్షలు మంచి మార్కులు సాధించి మీ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు భవిష్యత్తులో ఎస్ఎఫ్ఐ మరిన్ని ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో కేవీఎల్ స్ విద్యా సంస్థల కరస్పాండెంట్ కిరణ్ సార్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కుర్ర సైదా నాయక్, యుటిఎఫ్ మిర్యాలగూడ మండల బాధ్యులు శ్రీనివాసులు, రాజు, ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ డివిజన్ అధ్యక్షులు జగన్, వదుద్, ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు సుమన్, ప్రసన్న, నాయకులు నగపుష్ప, అఖిల్, అనిల్, సాయి, సమీర్, రవి, జగదీష్, యశ్వంత్, రాఖీ తదితరులు పాల్గొన్నారు.

దామచర్లలో.. టాలెంట్ టెస్టులు 10వ తరగతి విద్యార్థులలో భయాన్ని పోగొట్టడంలో ఉపయోగ పడతాయని, విద్యార్థులు ఈ టెస్టులను సద్వినియోగం చేసుకోవాలని వాడపల్లి ఎస్సై ఇరుగు రవికుమార్ కోరారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించే టాలెంట్ టెస్టును ఆదివారం దామరచర్ల మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎస్ఎఫ్ఐ ఎప్పుడు పోరాటాలకే కాకుండా ఇలాంటి ప్రతిభా పరీక్షలు నిర్వహించడం హర్షించదగ్గ విషయం అన్నారు. ఇలాంటి ప్రతిభ పరీక్షల్లో పాల్గొనడం వల్ల ఇప్పటివరకు ఎంత చదివాము ఇంకా ఏవిధంగా చదివితే విద్యార్థులు అనుకున్న గోల్ చేరడం కోసం ఉపయోగ పడుతుందో తెలుసుకోని ఆవిధంగా కష్టపడి చదవాలని తెలుస్తుందన్నారు. భవిష్యత్తులో జరగబోయే పదో తరగతి పరీక్షలు మంచి మార్కులు సాధించి మీ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకొస్తూ మీరు పుట్టిన గ్రామానికి మండలానికి జిల్లాకి మంచి పేరు తీసుకురావాలని అన్నారు. భవిష్యత్తులో ఎస్ఎఫ్ఐ మరిన్ని ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ దామరచర్ల మండల కార్యదర్శి వీరన్న ఎస్ఎఫ్ఐ మాజీ రాష్ట్ర నాయకులు శ్రీను నాయక్, డివైఎఫ్ఐ వినోద్ నాయక్, పాప నాయక్, దయానంద్, బాలు, చంద్రశేఖర్ జాన్, సత్యనారాయణ, సందీప్, చిరు, పవన్, నరసింహ, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.





కొండమల్లేపల్లి: విద్యార్థుల్లో దాగి ఉన్నటువంటి నైపుణ్యాన్ని వెలికి తీసేందుకే ఎస్ఎఫ్ఐ టాలెంట్ పరీక్షా అని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు రమావత్ లక్ష్మణ్ నాయక్ అన్నారు. ఆదివారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో స్థానిక కృష్ణవేణి స్కూల్, సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలోని పదవ తరగతి మొత్తం 350 మంది విద్యార్థులకు ఎస్ఎఫ్ఐ టాలెంట్ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి బుడగ వెంకటేష్, మండల నాయకులు స్పందన, అంజలి, అంకిత, రాము, దేవరాజ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దేవరకొండ: విద్యార్థులలో సృజనాత్మకతను వెలికితీసేందుకు, భయాన్ని తగ్గించేందుకు టాలెంట్ టెస్ట్ ఉపయోగపడుతుందని ఎస్ఎఫ్ఐ జిల్లా సహా కార్యదర్శి బుడిగ వెంకటేష్ అన్నారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక దేవరకొండ కస్తూరిబా పాఠశాలలో టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయకార్యదర్శి బుడిగ వెంకటేష్ మాట్లాడారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న పరీక్షకు ధీటుగా టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తున్నామని, విజయవంతం అవడానికి సహకరిస్తున్న ప్రభుత్వ, ప్రవేట్ పాఠశాలల యాజమాన్యాలకు, విద్యార్థులకు, తల్లితండ్రులకు అందరికి ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ కమిటీ తరుపున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు విద్యార్థులు పాల్గొన్నారు.

హాలియా: ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న టాలెంట్ టెస్ట్‌లను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఎస్సై సతీష్‌రెడ్డి అన్నారు. ఆదివారం హాలియా పట్టణంలో స్థానిక జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ప్రశ్న పత్రాలు విడుదల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. విద్యార్థులందరూ భవిష్యత్తులో జరగబోయే పదో తరగతి పబ్లిక్ పరీక్షల కంటే ముందు ఇలాంటి పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. విద్యార్థులందరూ ఇప్పుడున్న సమయం మొత్తం పరీక్షల సమయం కాబట్టి సమయాన్ని వృధా చేయకుండా బాగా కష్టపడి చదవాలని పిలుపునిచ్చారు. భవిష్యత్తులో జరగబోయే పదో తరగతి పరీక్షలు మంచి మార్కులు సాధించి మీ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకొస్తూ మీరు పుట్టిన గ్రామానికి మండలానికి జిల్లాకి మంచి పేరు తీసుకురావాలనిఅన్నారు. భవిష్యత్తులో ఎస్ఎఫ్ఐ మరిన్ని ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాగార్జునసాగర్ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు నల్లబెల్లి జగదీష్, కోరే రమేష్ పెద్దూరు మండల కార్యదర్శి సాయి అనుమల అనుముల మండల అధ్యక్షులు దోసపాటి నవీన్ కదారి నాగరాజు షేక్ జానీ తదితరులు పాల్గొన్నారు.



ప్రతిభా పరీక్షలను విద్యార్థులంతా సద్వినియోగం చేసుకోవాలి

- నల్లగొండ డీఎస్పీ శివరాంరెడ్డి

నవతెలంగాణ-నల్లగొండటౌన్

ప్రతిభ పరీక్షలను విద్యార్థులందతా సద్వినియోగం చేసుకోవాలని నల్లగొండ డీఎస్పీ శివరాంరెడ్డి కోరారు.భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ జిల్లా టాలెంట్ టెస్ట్ పరీక్షను నల్గొండ పట్టణ కేంద్రంలో ఆదివారం నిర్వహించారు. ఈసందర్భంగా డీఎస్పీ గౌతమ్ మోడల్‌స్కూల్‌లో ప్రశ్నాపత్రాలను విడుదల చేసి మాట్లాడాడు. విద్యార్థులందరూ భవిష్యత్‌లో జరగబోయే పదో తరగతి పబ్లిక్ పరీక్షల కంటే ముందు ఇలాంటి పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం ఎప్పుడు పోరాటాలకే కాకుండా ఇలాంటి ప్రతిభా పరీక్షలు నిర్వహించడం. హర్షించదగ్గ విషయమన్నారు. విద్యార్థులందరూ ఈ పోటీ ప్రపంచంలో నిలబడాలంటే కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలని ఇలాంటి ప్రతిభ పరీక్షల్లో ప్రతి ఒక్కరూ మంచి ప్రతిభ కనబరిచి భవిష్యత్‌లో జరగబోయే పదో తరగతి పరీక్షల్లో మంచి పాయింట్స్ సాధించాలన్నారు.నల్గొండ పట్టణం మరియు పరిసర ప్రాంతాల నుండి నల్గొండ జిల్లా వ్యాప్తంగా రాసే ఈ పదో తరగతి పరీక్షలలో సుమారు 6000 మంది విద్యార్థులు పాల్గొనడం పదో తరగతి పరీక్షల్లో మంచి ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించి మంచి పారితోషికాలు అందించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు ఆకారపు నరేష్, ఖమ్మంపాటి శంకర్, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్,గౌతమి మోడల్ విద్యా సంస్థల చైర్మెన్ రమేశ్, రాష్ట్ర గర్ల్స్ కో కన్వీనర్ కుంచం కావ్య, రాష్ట్ర గర్ల్స్ కమిటీ సభ్యురాలు స్పందన, శిరీష, శ్రీధర్, కల్పన,రాధిక, అంజలి, బిందు, మాధవి,దేవి,రేణుకా తదితరులు పాల్గొన్నారు.



బొడ్రాయి ముత్యాలమ్మ ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-నూతనకల్

పరిధిలోని చిల్పకుంట్ల గ్రామంలో బొడ్రాయి ముత్యాలమ్మ దేవతల ప్రతిష్ఠాపన మూడవ వార్షికోత్సవ కార్యక్రమంలో తుంగతుర్తి శాసనసభ సభ్యులు మందుల సామేలు పాల్గొని ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా మహిళా మహిళలతో కలిసి ప్రదర్శనగా తీసుకొని వెళ్లి ముత్యాలమ్మ దేవతకు సమర్పించి బొడ్రాయి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు, అనంతరం కాంగ్రెస్ జిల్లా నాయకులు కొంపెల్లి మల్లారెడ్డి ఫార్మ్ హౌస్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన గొర్రె పిల్లల పెంపకం షెడ్‌ను ప్రారంభించి మాట్లాడారు.తెలంగాణ రాష్ట్రంలో కొనసాగుతున్న ప్రజా పరిపాలనలో ఇందిరమ్మ కలలు కన్నా పరిపాలన కొనసాగుతుందన్నారు. సీఎం రేవంత్ ప్రవేశపెట్టిన అన్ని పథకాలు లబ్దిదారులకు చేకూరేలాగా ప్రభుత్వ అధికారులు ప్రజాప్రతినిధులు ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు తీగల గిరిధర్ రెడ్డి,కొంపెల్లి మల్లారెడ్డి, పగిళ్ల అశోక్‌రెడ్డి,కళ్ళం కృష్ణారెడ్డి, మండల సీనియర్ నాయకులు బాణాల సుదర్శన్‌రెడ్డి,పన్నాల మల్లారెడ్డి, ఎం.వెంకట నర్సింహారెడ్డి, చిల్పకుంట్ల గ్రామ శాఖ అధ్యక్షుడు పెద్దింటి మోహన్‌రెడ్డి, పంతం వెంకన్న, బత్తుల నాగమల్లు, వెంకటనర్సు, బాణాలమల్లారెడ్డి ,పులుసు సైదులు, సింగిల్ విండో చైర్మెన్లు బండ సోమిరెడ్డి, బాణాల సత్యనారాయణరెడ్డి, పులుసు రవి, కూసు వెంకన్న,బిక్కి శ్రీనాథ్, సురేష్, రామసాని నర్సిరెడ్డి, బత్తుల రమేశ్ పాల్గొన్నారు.



ఆలయ నిర్మాణానికి గుత్తా అమిత్ భారీ విరాళం

నవతెలంగాణ-నల్గొండటౌన్

నల్గొండ పట్టణం పాతబస్తీలోని శ్రీ శ్రీ శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయ నిర్మాణానికి గుత్తా వెంకట్‌రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ చైర్మెన్, బీఆర్ఎస్ నాయకులు గుత్తా అమిత్‌రెడ్డి భారీ విరాళాన్ని అందజేశారు. నల్గొండలోని క్యాంప్ కార్యాలయంలో ఆదివారం ఆయన్ను కలిసిన ఆలయ కమిటీ సభ్యులకు రూ.11,00,000 (పదకొండు లక్షల రూపాయలు) విరాళాన్ని అందజేశారు. గుత్తా అమిత్ ండ్డి తన తాత పేరు మీద ఏర్పాటు చేసిన గుత్తా వెంకట్‌రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ద్వారా ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలతో ప్రజల మనస్సులు దోచుకున్నారు. బడికి, గుడికి, విద్యా, వైద్యానికి, ఆడబిడ్డల పెండ్లిండ్లకు ఇలా తనకు తోచిన ఆర్థిక సాయాన్ని అందిస్తున్నారు. ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగ యువతకు ఉచితంగా ఆన్ లైన్, ఆఫ్ లైన్ కోచింగ్ ఇప్పించారాయన. మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తూ టైలరింగ్, బ్యూటీషియన్ కోర్సులు చేసి ఆర్థిక చేయూత కోసం ఎదురు చూస్తున్న ఆడపడుచులకు ఇటీవల ఉచితంగా కుట్టుమిషన్లు, బ్యూటీషియన్ కిట్లు అందజేశారు. కరోనా కాలంలోనూ గుత్తా వెంకట్ రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ తరఫున ఆక్సిజన్ వెంటిలేటర్లు, మెడిసిన్స్, నిత్యావసర సరుకులు అందించారు. గుత్తా అమిత్‌రెడ్డి. తాజాగా నల్గొండ పాతబస్తీలోని అభయాంజనేయ స్వామి దేవాలయ నిర్మాణానికి 11లక్షల రూపాయల భారీ విరాళాన్ని ప్రకటించిన గుత్తా అమిత్‌రెడ్డిని కమిటీ సభ్యులు అభినందించారు. శాసన మండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి కుటుంబసభ్యులకు అభయాంజనేయ స్వామి ఆశీస్సులు కలగాలని, మరిన్ని సేవా కార్యక్రమాలు చేసేందుకు ఆ భగవంతుడు వారికి తోడ్పాటు అందించాలని కోరుకున్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
సోమవారం | ఫిబ్రవరి 19, 2024 | www.navatelangana.com

మృతుని కుటుంబానికి పల్లె బ్రదర్స్ సాయం

నవతెలంగాణ-రాజాపేట

మండల పరిధిలోని రఘునాథపురం గ్రామంలో ఇటీవలే మరణించిన వడ్లకొండ లచ్చయ్య కుటుంబానికి ఆదివారం రూ. 5000 ఆర్థిక సాయం చేసి వారి కుటుంబానికి మాజీ ఉపసర్పంచ్ పల్లె ప్రవీణ్ కుమార్ గౌడ్ సానుభూతి తెలిపారు. అనంతరం మాట్లాడుతూ అకాలంగా మరణించిన కుటుంబ సభ్యులకు అండగా ఆర్థికంగా తనవంతు సహాయం చేస్తానని మనోధైర్యం అందించారు. ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డొంకెన బలరాం. కటకం బాబు. బొడ్డుల సిద్దులు. డొంకెన మహేందర్. మంతపురి కృష్ణ. రాపోలు నాగరాజ్.అరికాళ్ళ ఉమేష్. పుల్లంగారి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

కురుమ సంఘం అధ్యక్షుల ఎన్నిక

నవతెలంగాణ-రాజాపేట

రాజాపేట మండలంలోని నరసాపురం, కాల్వపల్లి, రఘునాథపురం గ్రామాలలో శనివారం కురుమ సంఘం అధ్యక్షులను, కార్యవర్గాలను మండల అడహాక్ కమిటీ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు . రఘునాథపురం కురుమ సంఘం అధ్యక్షులుగా బీజనా నరేందర్ ఉపాధ్యక్షులుగా రాసూరు వెంకటేష్, కాల్వపల్లి అధ్యక్షులుగా కాకర్ల శ్రీకాంత్ ఉపాధ్యక్షుడిగా సిద్దాల రాము నర్సాపురం అధ్యక్షులుగా ఎమ్మ శ్రీనివాస్ ఉపాధ్యక్షుడిగా ఎమ్మ ఇస్తారి లను ఎన్నుకున్నారు. అదేవిధంగా ప్రధాన కార్యదర్శి ,కార్యదర్శి, కోశాధికారి, కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు . ఈ కార్యక్రమంలో మండల అడహాక్ కమిటీ కన్వీనర్ వస్పరి సుధాకర్, కో కన్వీనర్ గౌర బక్కయ్య, సలహాదారు బాలమల్లయ్య, రేగు సిద్దులు, ఉప్పాల నరసయ్య, మాయ కోటి రాజు, బాల్య శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రఘునాథపురం నరసాపురం కాల్వపల్లి గ్రామస్తులకు కమిటీ సభ్యులు కృతజ్ఞతలు చెప్పారు.

20న హైదరాబాద్‌లో భూ సదస్సు

- **వ్యకాస రాష్ట్ర అధ్యక్షులు జి.నాగయ్య**

నవతెలంగాణ-నల్లగొండటౌన్



భూమిలేని పేదలకు ప్రభుత్వ భూములు పంపిణీ చేయాలని ఈనెల 20న హైదరాబాద్‌లో నిర్వహించనున్న భూసదస్సును జయప్రదం చేయాలని, భూ పోరాటాలకు సిద్ధం కావాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి.నాగయ్య పేదలకు పిలుపునిచ్చారు. ఆదివారం నల్లగొండలోని దొడ్డి కొమరయ్య భవన్‌లో నిర్వహించిన తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశంలో ఆయన మాట్లాడారు.రెండుమూడేండ్లుగా రాష్ట్రంలో ఇండ్ల స్థలాలు ఇల్లు లేని పేదలంతా ప్రభుత్వం పడవగా ఉన్న ప్రభుత్వ భూములు గుడిసెలు వేసుకొని నివాసముంటున్న పేదల పైన అక్రమ కేసులు పెట్టి గుడిసెలను తొలగించారన్నారు.కొన్నిచోట్ల గుడిసెలను ప్రభుత్వ యంత్రాంగం తగలబెట్టి పేదలని భయభ్రాంతులకు గురి చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. భూమిలేని పేదలకు 250 గజాలు ఇంటి స్థలం ఇచ్చి ఇందిరమ్మ రాజ్యంలో ఇండ్లు కట్టిస్తామన్న రాష్ట్ర ముఖ్యమంత్రి అది మరిచిపోయి భూస్వాములకు మద్దతుగా నిలబడ్డ దుస్థితి దీన్ని బట్టి అర్థమవుతుందని తెలిపారు. జగిత్యాల జిల్లాలో పేదలు గుడిసెలు వేసుకుంటే వాటిని తొలగించి నాయకత్వం వహిస్తున్న ప్రజా నాయకులపై అక్రమ కేసులు పెట్టి బేడీలు వేసి జైలుకు పంపడం సిగ్గుచేటని ప్రజాస్వామ్యన్నారు. రాష్ట్రంలో అన్యాక్రాంతమవుతున్న భూముల్ని వెలికి తీసి పేదలకు ఇవ్వాల్సిన ప్రభుత్వం పేదల పక్షాన నిలబడకుండా పెద్దోళ్ళ కొమ్ముగాస్తున్న పరిస్థితి ఉందన్నారు.ఈ పరిస్థితి ఈ విధంగానే ఉంటే గత ప్రభుత్వాలకు పట్టిన గతి మీకు పడుతుందని హెచ్చరించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం డబల్ బెడ్ రూమ్ కట్టిస్తాం పేదలకు అని చెప్పి ఎక్కడ కూడా రాష్ట్రంలో ఇవ్వలేదని అనేక ప్రాంతాల్లో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను అర్హులైన పేదలకు వెంటనే రేవంత్ రెడ్డి ప్రభుత్వం అర్హులకు ఇవ్వాలని కోరారు. హైదరాబాదు చుట్టూ లక్షలాది ఎకరాలు రియల్ ఎస్టేట్ వ్యాపారులు కొనుగోలు చేసి ఎట్లాంటి నిర్మాణాలు చేపట్టకుండా పడవగా ఉంచారన్నారు.ఆ భూమిని భూమిలేని పేదలందరికీ కౌలుకు ఇప్పించి సాగులోకి తీసుకురావాలని ఇప్పటికే లక్షలాది ఎకరాలలో వ్యవసాయం చేయకపోవడం మూలంగా, ఉప్పు, పప్పు ఇతర వస్తువుల దిగుమతి పడిపోయి నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగాయన్నారు.ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకోకుంటే రియల్ ఎస్టేట్ వ్యాపారుల చేతుల్లో ఉన్న భూములు అన్నిట్లో జెండాలు పాతి సేద్యంలోకి తెస్తామని తెలిపారు. నదీ జలాల సమస్యపై శాస్త్రీయ పరిష్కారం అవసరమన్నారు.ఆంధ్రా, తెలంగాణ రాష్ట్రాల మధ్య కృష్ణానది జలాల సమస్య ద్వారా కేంద్రం లబ్ది పొందాలని చూస్తోంది రాష్ట్ర ప్రయోజనాలు రీత్యా కృష్ణా రిజర్వాయర్ మేనేజ్మెంట్ బోర్డు కేఆర్ఎంబికి ప్రాజెక్టులను అప్పగించకూడదన్నారు.తెలుగు రాష్ట్రాలు విడిపోయిన ప్రజలు విడిపోకూడదని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విడిపోయినప్పుడు కేంద్రం అనేక హామీలు ఇచ్చిన ఈ ఒకటి నేటికీ నెరవేర్చపోగా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తెలుగు ప్రజల మధ్యన చిచ్చుపెడుతుందని తెలిపారు.బీజేపీ విధానాలకు వ్యతిరేకంగా 16న జరిగిన జాతీయ సమ్మె గ్రామీణ భారత్ బంద్ జయప్రదంగా జరిగిందని లక్షలాది మంది రైతులు వ్యవసాయ కార్మికులు అసంఘటిత రంగ కార్మికులు పాల్గొని నల్ల చట్టాలకు వ్యతిరేకంగా మద్దతు ధర అలాగే ఉపాధి హామీ చట్టం సక్రమంగా అమలు చేయాలని, రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని కార్మిక చట్టాల్ని కాలరాస్తున్న మోడీ ప్రభుత్వానికి ఈ పోరాటం ఒక హెచ్చరికగా జరిగిందని తెలిపారు.ఈనెల 20న హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరుగు భూ సదస్సులో రైతులు వ్యవసాయ కార్మికులు పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. భవిష్యత్‌లో రాష్ట్రవ్యాప్తంగా, భూ ఉద్యమాలను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. నిరుపయోగంగా ఉన్న భూములన్నింటిని భూ పోరాటం ద్వారా పేదలకు పంపిణీ చేస్తామని తెలిపారు.వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బొజ్జ చినవెంకులు అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నారి ఐలయ్య, నాయకులు దండంపల్లి సరోజ, కంబాలపల్లి ఆనంద్, ఉడుగుండ్ల రాములు,తదితరులు పాల్గొన్నారు.

గ్యాస్ సిలిండర్‌పై డెలివరీ దందా..?

- **ట్రాన్స్‌పోర్ట్, సర్వీస్ ,చార్జీల పేరుతో ఏజెన్సీల దోపిడీ**
- **సిలిండర్‌పై రూ.30 నుంచి రూ. 40 వరకు అధిక వసూలు**
- **జిల్లాలో 2,93,766 గ్యాస్ కనెక్షను**
- **25 ఏజెన్సీల ద్వారా నెలకు సుమారు లక్ష సిలిండర్ల పంపిణీ..**
- **ఒక సంవత్సరంలో 3.5 కోట్లు వసూళ్ల వైనం**
- **ఫిర్యాదులు చేస్తే చర్యలు తీసుకుంటామంటున్న అధికారులు**

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

జిల్లాలోని గ్యాస్‌ఏజెన్సీల నిర్వాహకులు ప్రజలకు భారంగా అనిపించకుండా ప్రతి సిలిండర్‌పై రూ.30 నుంచి రూ. 40 వరకు అధికంగా వసులు చేస్తున్నారు. ప్రస్తుతం సిలిండర్ రీఫిల్లింగ్ ఖరీదు రూ.976 ఉండగా ఇందులోనే గ్యాస్ ఏజెన్సీలకు డెలివరీ బాయ్‌లకు ప్రభుత్వం ఏజెన్సీల కమీషన్, డెలివరీ చార్జీలు, ప్రభుత్వం అందిస్తున్నది.అయితే ఏజెన్సీలు మాత్రం ప్రతి సిలిండర్‌కు రూ.1010 నుంచి రూ.1020 వరకు వసులు చేస్తున్నారు.జిల్లాలో ఇండియన్ ఆయిల్, బీపీసీఎల్, హెచ్‌పీసీఎల్ కంపెనీలకు చెందిన డిస్ట్రిబ్యూటర్లు ప్రజలకు గ్యాస్ సిలిండర్లను సరఫరా చేస్తున్నారు. ప్రతి ఏజెన్సీ నిర్వాహకులు దూరంతో సంబంధం లేకుండా అధిక వసుళ్ళకు పాల్పడుతున్నారనేది బహిరంగనే వినిపిస్తుంది.జిల్లా వ్యాప్తంగా 2,93,766 గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయి సుమారు నెలకు లక్ష సిలిండర్లు సరఫరా అవుతున్నట్లు జిల్లాలో సమాచారం. సరాసరి ప్రతి సిలిండర్‌పై రూ.30 అధికంగా వసులు చేస్తే లక్ష సిలిండర్లకు రూ.1.6 కోట్ల దందా నడుస్తున్నదని సమాచారం.

జిల్లాలో మొత్తం గ్యాస్ కనెక్షన్లు....

జిల్లాలో మూడు కంపెనీలకు చెందిన 13 సాదరణ డిస్ట్రిబ్యూటర్లు, 12 గ్రామీణ విత్రక్ డిస్ట్రిబ్యూటర్లు ఉన్నారు.మొత్తం 25 ఏజెన్సీల పరిధిలో 1,66,508 సింగిల్ సిలిండర్ కనెక్షన్లు ఉన్నాయి.50,032 డబుల్ సిలిండర్ కనెక్షన్లు ఉన్నాయి.11,851 దీపం కనెక్షన్లు ఉన్నాయి.51,359 సీఎస్ఆర్ కనెక్షన్లు ఉండగా మొత్తం 2,93,766 గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయి.పట్టణాలలో ఒక కుటుంబానికి ప్రతి నెలకు ఒక సిలిండర్ అవసరం పడుతుండగా గ్రామాలలో ప్రతి మూడు నెలలకు ఒక సిలిండర్ వాడుతున్నట్లు తెలుస్తున్నది. ప్రతినెలా 25 ఏజెన్సీల ద్వారా లక్ష సిలిండర్లు జిల్లాలో సరఫరా అవుతున్నట్లు తెలుస్తోంది.

డెలివరీ బాయ్స్‌కి చార్జీలు చెల్లించాలా....

ఇండియన్ ఆయిల్, బీపీసీఎల్, హెచ్‌పీసీఎల్ కంపెనీలకు చెందిన డిస్ట్రిబ్యూటర్లు ప్రజల నివాసాలకు దూరంగా గోడౌన్‌లను ఏర్పాటు చేసుకొని సిలిండర్లను సరఫరా చేయాలి.సాధారణ డిస్ట్రిబ్యూటర్లు తమ గోడౌన్ పరిధిలో చుట్టు 5 కిలో మీటర్ల దూరం వరకు సిలిండర్ ఖరీదుపై అధికంగా వసులు చేయకుండా అందించాల్సి ఉంది. గోదామ్ వద్దకు లబ్దిదారులు వెళ్లి సిలిండర్ తీసుకున్నట్లయితే ఖరీదుపై రూ. 12 లబ్దిదారునికి తగ్గించి అందించాలి అని జీవోలో చెప్తున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం 0 నుంచి 15 కిలో మీటర్లలోపు సిలిండర్ పంపిణీకి ఎలాంటి అధిక ఖరిదు చెల్లిచవలసిన అవసరం లేదు. అదే విదంగా 16 కిలో మీటర్ల నుంచి 30 కిలోమీటర్ల వరకు సిలిండర్ సరఫర చేస్తే రూ. 10, 30 కిలోమీటర్ల కంటే అధిక దూరం



సరఫర చేస్తే రూ. 15 మాత్రమే అధికంగా తీసుకోవాలి. ప్రభుత్వం ప్రతి సిలిండర్‌కు ఖరీదులోనే డలీవరి చార్జీలు, ఏజెన్సీ కమీషన్, లబ్దిదారునికి అందించే సబ్సిడీ అన్ని కలిపి ప్రతినెలా ఖరీదును నిర్ణయిస్తుంది. ఏజెన్సీ నిర్వహకులు డెలీవరి బాయ్స్‌కి జీతాలు అందజేస్తారు. తప్ప ప్రజలనుంచి కమీషన్ వసూలు చేయడానికి వీలు లేదు.అయితే జిల్లా సివిల్‌సప్లయ్ అధికారులు మాత్రం వారికి ఫిర్యాదులు అందితే చర్యలు తీసుకుంటామని తెలుపుతున్నారు.

సిలిండర్ ధరపై అధిక వసూళ్లకు పాల్పడితే చర్యలు తప్పవు
జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి మోహన్‌బాబు

గ్యాస్ సిలిండర్‌పై ప్రభుత్వం నిర్ణయించిన ధర కంటే అధికంగా వసులు చేస్తే సంబంధిత గ్యాస్ ఏజెన్సీలపై కఠినమైన చర్యలు ఉంటాయి. గతంలో వచ్చిన ఫిర్యాదులపై గ్యాస్ ఏజెన్సీల నిర్వహకులతో సమావేశం నిర్వహించి హెచ్చరించాం.అయినా వాళు వినకుండా అధికవసూళ్లకు పాల్పడుతున్నట్టు ఫిర్యాదులొస్తే తనిఖీలు చేపట్టి వారిపై చర్యలు తీసుకుంటాం.



చిన్న మేడారం టెండర్లన్నీ రద్దు చేయాలి

నవతెలంగాణ-రాజాపేట

రాజపేట మండలం చిన్న మేడారం సమ్మక్క సారలమ్మ జాతర సందర్భంగా నిర్వాహకులు చేపట్టిన టెండర్లన్నీ రద్దు చేయాలని భక్తులకు ఆర్థిక భారం లేకుండా వనదేవతల దర్శనం కల్పించాలని భక్తులు డిమాండ్ చేశారు. ఆదివారం వారు విలేకరులతో మాట్లాడుతూ దర్శనాల టికెట్లతో పాటు ఇతర టికెట్లను కూడా లేకుండా సంబంధిత టెండర్లన్నీ వెంటనే రద్దు చేస్తున్నట్లు నిర్వాహకులు ప్రకటించాలని ఈ విషయంపై కలెక్టర్ వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు. అదనపు కలెక్టర్ ఆదేశాల మేరకు ఎంపీ ఓ నివేదికను వెంటనే అమలు చేయాలని కోరారు. కనీస వసతులు లేకుండా కేవలం భక్తుల ఆర్థిక నిలువు దోపిడీ కోసమే జాతర నిర్వహిస్తున్నట్లుగా వ్యాపారపు కేంద్రంగానే నిర్వాహకులు చూడడం సబబు కాదని కోరారు. నిర్వాహకుల నిర్వాకంపై అసంతృప్తితో ఉన్న భక్తులు సంబంధిత అధికారుల పట్ల ఆరోపణలు చేస్తున్నారు. విద్యుత్ చార్యం జరగకుండా విద్యుత్ శాఖకు ఆర్థికంగా నష్టం జరగకుండా అదేవిధంగా ప్రభుత్వ ఇతర శాఖలకు నష్టం జరగకుండా, మద్యం విక్రయించకుండా స్పందించాలన్నారు.

లక్ష్మీనర్సింహాస్వామి కల్యాణ పోస్టరావిష్కరణ

నవతెలంగాణ-భువనగిరిరూరల్

మండల పరిధిలోని నమాత్‌పల్లి గ్రామంలోగల స్వయంభు శ్రీ పూర్ణగిరి సుదర్శన లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మహోత్సవానికి సంబంధించిన పోస్టర్ ను పూర్ణగిరి ఆలయంలో ఆలయ చైర్మన్ అతికం లక్ష్మీనారాయణ గౌడ్, నరసింహ ఉపాసనకులు బత్తిని రాములతో కలిసి ఆవిష్కరించారు. మొదటి కళ్యాణ ఆహ్వాన పత్రికను స్వామి వారి ప్రథమ భక్తుడు బత్తిని రాములుకు అందజేశారు. స్వామివారి కల్యాణం మార్చి 1వ తేదీన ఉదయం 11:30 నిమిషాలకు సుదర్శన లక్ష్మీనరసింహస్వామి వారి కళ్యాణ మహోత్సవం నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి పవన్ కుమార్ శర్మ, సిబ్బంది వెంకటేష్, భక్తులు పాల్గొన్నారు.



సీఓఈ కళాశాలలో తొలిదశ పరీక్షలో ఎంపికైన సిరి

నవతెలంగాణ-అడ్డగూడూరు

సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (సిఓఈ) కళాశాలల్లో ప్రవేశాలకు ఇటీవల నిర్వహించిన తొలిదశ పరీక్షా ఫలితాల్లో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అడ్డగుడూర్ విద్యార్థిని గూడెపు సిరి మంచి ప్రతిభ కనబర్చి ఎంపిక అయింది. ఈ నెల ఫిబ్రవరిన జరగనున్న రెండవ దశలో ప్రవేశంతో బాటు పదవ తరగతి వార్షిక పరీక్షలో 10జి.పి.ఎ. సాధించడమే తన లక్ష్యమని వ్యక్తం చేసింది. ఈ విద్యార్థినినీ ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులు సంతోష సైదులును జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం రహిమున్నిసా, ఉపాధ్యా యులు శివాజీ, భరణి, రాములు, రవికుమార్, దామోదర్. ఉష, శర్వాణి, కల్యాణి, శ్రీనివాసులు, శ్వేత, ప్రేమలతలు అభినం దించారు.





పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

పంతంగి గ్రామ స్కూల్ 1999-2000 సంవత్సర బ్యాచ్ ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఆందోల్ మైసమ్మ ఆలయం దగ్గర నిర్వహించడం జరిగింది. ముందుగా పంతంగి స్కూల్‌లో సరస్వతి విగ్రహానికి నివాళి అర్పించి అనంతరం విద్య నేర్పిన గురువులకు పూలతో ఆత్మీయ స్వాగతం పలికారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో గురువులకు సన్మానం చేయడం జరిగింది. పూర్వ విద్యార్థులు ఒకరికి ఒకరు సన్మానం చేసుకున్నారు. గురువులా ప్రసంగాలు పూర్వ విద్యార్థుల, విద్యార్థినిలా ప్రసంగాలు కూడా ఇచ్చారు. ఎంతో ఉత్సహంగా, ఆనందంగా జరిగినా ఈ ఆత్మీయ సమ్మేళనంలో బోయ లింగస్వామి సభాధ్యక్షులుగా కార్యక్రమాన్ని నిర్వహించారు. గురువులు ఆంజనేయులు, పాపయ్య, కోటిరెడ్డి, రమణారెడ్డి, సత్యనారాయణ, బిక్కు విద్యార్థులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

మంత్రి ఉత్తమ్‌ను కలిసిన నేరేడుచర్ల మున్సిపల్ పాలకవర్గం

- **నేరేడుచర్ల సర్వతోముఖాభివృద్ధికి మంత్రి హామీ**

నవతెలంగాణ-నేరేడుచర్ల

నేరేడుచర్ల మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని ఆదివారం రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ నలమాద ఉత్తంకుమార్‌రెడ్డిని హైదరాబాదులో నేరేడుచర్ల మున్సిపాలిటీ పాలకవర్గం కలిసి వినతిపత్రం అందజేశారు, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్పందించినేరేడుచర్ల మున్సిపాలిటీ సర్వతో ముఖాభివృద్ధికి, పట్టణ పరిధిలో అన్ని రంగాలలో మౌలిక సదుపాయాలకు కావాల్సిన ప్రత్యేక నిధులు మంజూరు చేయిస్తానని, నూతనంగా ఏర్పడిన నేరేడుచర్ల మున్సిపాలిటీలో కావాల్సిన అన్ని హంగులు ఏర్పాటు చేయడానికి సహాయ సహకారాలు అందించడానికి హామీ ఇచ్చినట్టు మున్సిపల్ పాలకవర్గ సభ్యులు తెలిపారు.మంత్రిని కలిసిన వారిలో మున్సిపల్ చైర్మెన్ బచ్చలకూరి ప్రకాష్, వైస్ చైర్మెన్ అలక సరిత సైదిరెడ్డి, కౌన్సిలర్లు కొణతం చిన్నవెంకటరెడ్డి, రణపంగ నాగయ్య, అమరవరపు లలితా భరత్, షేక్‌భాషా, నాయకులు కుంకు శ్రీనివాసరావు, వేమూరి నారాయణ, నక్క రమాదేవి, రాంబాబు, సైబాల్ తదితరులు పాల్గొన్నారు.



నేడు కూరెళ్ల విఠలాచార్య గ్రంథాలయ భవనం ప్రారంభం

- **కలెక్టర్ హనుమంతు కె. జెండాగె**

నవతెలంగాణ-భువనగిరిరూరల్/రామన్నపేట

రాష్ట్ర గవర్నర్ డాక్టర్ తమిళిసై సౌందర రాజన్ నేడు డాక్టర్ కూరెళ్ల విఠలాచార్య గ్రంథాలయం భవనాన్ని ప్రారంభిస్తారని జిల్లా కలెక్టర్ హనుమంతు కే జెండగే ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. 19వ తేది సోమవారం ఉదయం 11.30. గంటలకు హైదరాబాదు నుండి బయలుదేరి మధ్యాహ్నం 1.00 గంటలకు రామన్నపేట మండలం వెల్లంకి గ్రామం చేరుకొని డాక్టర్ కూరెళ్ల విఠలాచార్య గ్రంథాలయం భవనానికి ప్రారంభోత్సవం గావిస్తారని, అనంతరం తిరిగి మధ్యాహ్నం 2.00 గంటలకు హైదరాబాద్ రాజ్ భవన్ బయలుదేరి వెళతారని ఆయన తెలిపారు. అదేవిధంగా ఈ మేరకు జిల్లా, రాష్ట్ర స్థాయి అధికారులు గ్రామంలో ఆదివారం ఏర్పాట్లను పరిశీలించారు.



ప్రజలు పుకార్లను నమ్మొద్దు

- **అనుమానిత వ్యక్తుల సమాచారం పోలీసు వారికి తెలపాలి**
- **పిల్లలను కిడ్నాప్ చేసే వారు అంటూ దాడులు చేయొద్దు**
- **ఎస్పీ రాహుల్‌హెగ్డే**

నవతెలంగాణ-కోదాడరూరల్

పిల్లలను కిడ్నాప్ చేసే గ్యాంగ్ లు తిరుగుతున్నాయి అని కొద్ది రోజులుగా వస్తున్న పుకార్లు ప్రజలు నమ్మవద్దు అని జిల్లా ఎస్పి రాహుల్ హెగ్డే ఐపిఎస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కోదాడ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో తోగరాయి గ్రామంలో ప్రజలు అనుమానంతో ఒక వ్యక్తిపై దాడి చేసి పట్టుకుని పోలీసు వారికి అప్పగించారు, కోదాడ రూరల్ పోలీసు వారు ఘటన స్థలానికి చేరుకుని అనుమానిత వ్యక్తిని అదుపులోకి తీసుకుని విచారించగా అతని మానసిక స్థితి సరిగాలేదు అని తెలిసినది. పుకార్లు సృష్టించి ప్రజల్లో భయాందోళనలు కలిగించవద్దు అని ఎస్పి కోరినారు.ప్రజలు, తల్లిదండ్రులు పుకార్లను నమ్మవద్దు అని, అనుమానిత వ్యక్తులు కనిపిస్తే స్థానిక పోలీసు అధికారులకు, డయల్ 100 కు, సూర్యాపేట జిల్లా పోలీసు స్పెషల్ బ్రాంచ్ కంట్రోల్ నంబర్ 8712686026 తెలపాలని ఎస్పి విజ్ఞప్తి చేసినారు. అనుమానంతో ఎవ్వరిపై కూడా భౌతిక దాడులకు పాల్పడవద్దు అని ఎస్పి కోరినారు.



PUBLIC NOTICE

The General public is hereby informed that our clinet Shriram Finance Limited L.B.Nagar Branch, Hyderabad Dist is dealing with financing business in the course of business **Sri. Varikuppala Swamy, S/o. Pandaraiah,** approached our client for finance and accepted to deposit his title deeds in respet of his property i.e. All that the house bearing No.3-3/92, admeasuring 289 Sq.yards or 241.63 Sq.mtrs, having its plinth area 1365 Sq.feet, with R.C.C. roof, Situated at Gramakantam Chamalapally Village, Chandur Mandal, Nalgonda District and Bounded as follows:-
NORTH : Road
SOUTH : Road
EAST : Road
WEST : House of Varkuppala Anjaiah
towards security for the loan availed by him. If any person or persons having any claim, right, title or interest in the above said property may approach the undersigned within 7 days from the date of this publication or else our clinet will proceed with the transaction.

S.SRINIVAS RAO
A.SUPRIYA
Advocates
H.No.2-19-79/A/10/A, Balaji Enclave Extn, East Kalyanpur, Uppal, Hyderabad-500 039
Cell: 9948104019

రేపటి నుండి చల్లూరు జాతర ప్రారంభం



నవతెలంగాణ-రాజాపేట

రాజాపేట మండలం చల్లూరు గ్రామ రెవెన్యూ పరిధిలోని యాదాద్రి మేడారం అడవి తల్లుల సమ్మక్క సారలమ్మ జాతర రేపటినుండి సాంప్రదాయ బద్ధంగా ఘనంగా ప్రారంభం కానుంది. ఈ సందర్భంగా నిర్వాహకులు పూర్తి ఏర్పాట్లు చేశారు. ఎత్తైన ప్రదేశంలో ఆహ్లాద వాతావరణం లో ప్రకృతి రమణీయ కమనీయ అందాల మధ్య ఈ వన దేవతలు కొలువు తీరాయి. సమీప 11 గ్రామాల ప్రజలు జాతర ఏర్పాట్లలో తమ వంతు భాగస్వామ్యం వహించారు. ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య చేతుల మీదుగా వాల్ పోస్టర్ ఆవిష్కరణ చేసి పరిసర గ్రామాల్లో ఇంటింటికి పోస్టర్లను అతికించి ప్రత్యేక వాహనాల ద్వారా మైకు ద్వారా ప్రచారం నిర్వహించారు. ఈనెల 20వ తేదీన ఎల్లమ్మకు బోనాలు, 21వ తేదీన సారలమ్మ గద్దె పైకి రావడం, 22వ తేదీన సమ్మక్క గద్దపై ప్రవేశించడం, 23వ తేదీ మొక్కులు, 24వ తేదీ వనప్రవేశంతో జాతర ముగుస్తుందని నిర్వాహకులు చెప్పారు. పొట్టిమర్రి , ఇబ్రహీంపురం చౌరస్తా ల నుండి భక్తులకు ఉచిత ఆటో వాహన సదుపాయాలను కల్పించినట్లు, ఉచిత మంచినీటి సరఫరా, ఉచిత విద్యుత్తు, వైద్యం ఏర్పాటు చేయనున్నట్లు చివరి రోజు ఉచిత ప్రసాద పంపిణీ చేపట్టనున్నట్లు తెలిపారు. వ్యాపారస్తులకు కూడా ఉచితంగా స్థలాన్ని కేటాయించినట్లు చెప్పారు. మొదటిసారిగా ప్రారంభమవుతున్న ఈ జాతరకు భక్తుల అధిక సంఖ్యలో హాజరుకావాలని వనదేవతల ఆశీస్సులు పొందాలని వారు కోరారు. ఇప్పటికే పలువురు భక్తులు జాతర ప్రాంగణం కు వచ్చి దర్శనాలు చేసుకుంటున్నారని నిర్వాహకులు చెప్పారు. భక్తులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా పూర్తి ఏర్పాట్లు చేసినట్లు వివరించారు.